జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 116 | హైదరాబాద్, ఫిబ్రవరి 13 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


## దీర్ఘ కాలిక సుస్థిర అభివృద్ధే లక్ష్యం:నిర్మల

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 12, ప్రజాపాలన : స్వయం సమృద్ధ భారత్ సాధనకు 2021-22 కేంద్ర బడ్జెట్ దోహదపడుతుందని ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. దీర్ఘకాలిక సుస్థిర అభివృద్ధి వైపు ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనుభవసారం ఈ బడ్జెట్‌లో కనిపిస్తుందని చెప్పారు. బడ్జెట్‌పై ఆమె శుక్రవారం రాజ్యసభలో మాట్లాడారు. 2021-22 బడ్జెట్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అనుభవసారం కనిపిస్తుందని నిర్మల సీతారామన్ చెప్పారు. అభివృద్ధి, సంస్కరణల పట్ల మోదీకిగల నిబద్ధత గురించి



అందరికీ తెలుసునన్నారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధాన మంత్రిగా సంపాదించిన అనుభవం, పరిపాలనా సామర్థ్యం, అవగాహన ఈ బడ్జెట్‌లో కనిపిస్తాయన్నారు. స్వయం సమృద్ధ భారత్ సాధనకు దోహదపడుతుందనే అంశాన్ని ఈ బడ్జెట్ స్వయంగా వెల్లడిస్తోందని తెలిపారు. సత్వర స్వల్ప కాలిక పరిష్కారాలను కల్పించడంతోపాటు దీర్ఘకాలిక సుస్థిర అభివృద్ధివైపు ప్రభుత్వం చూస్తోందన్నారు. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు. మధ్యకాలిక, దీర్ఘకాలిక సుస్థిర అభివృద్ధి పట్ల దృష్టి సారిస్తూ, ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత దేశాన్ని తీర్చిదిద్దడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాల ను అందజేశామన్నారు. 8 కోట్ల మందికి ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. మిగతా 2లో..

## చట్టాలు రద్దు చేశాకే చర్చలు

### కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 12, ప్రజాపాలన : మొట్టమొదట నూతన సాగు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆ తర్వాతే రైతులతో చర్చించాలని ఆయన సూచించారు. చట్టాలను రద్దు చేయనంత వరకు చర్చలు చేసి లాభం లేదన్నారు. చట్టాలు రద్దు చేసేంత వరకు తాము రైతులతోనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. రాజస్థాన్‌లో జరిగిన 'మహా కిసాన్ పంచాయత్' సభలో రాహుల్ మాట్లాడారు. జీఎస్టీ, సాగు చట్టాలు కేవలం బడా కార్పొరేట్లకు లాభం



చేకూర్చడానికే మోదీ వీటిని తెచ్చారని విమర్శించారు. ఇలా చేయడం ద్వారా వ్యాపారులు, చిన్న తరహా దళారులు, రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన సాగు చట్టాలు రైతు మేలుకోరే తీసుకొస్తే, దేశ వ్యాప్తంగా రైతులు ఎందుకు నిరసన తెలుపుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు.నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంలో సుమారు 200 మంది రైతులు తమ ప్రాణాలను కోల్పోయారని, దీనికి ప్రభుత్వం వద్ద ఏం సమాధానం ఉందో చెప్పాలని రాహుల్ ప్రశ్నించారు. సాగు చట్టాల ద్వారా మండీల వ్యవస్థ సర్వ నాశనం అవుతుందని, అలాగే బడా వ్యాపారులు ఇష్టం వచ్చిన రీతిగా ధాన్యాలను నిలువ చేసుకునే మిగతా 2లో..

## సహనాన్ని అసమర్థతగా భావించొద్దు :కేటీఆర్


రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి 12, ప్రజాపాలన : ఈ 20 ఏండ్ల కాలంలో టీఆర్ఎస్ చరిత్రలో ఎన్నో విజయాలు సాధించాం అని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటిస్తున్న మంత్రి కేటీఆర్.. జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణమండపంలో పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. చిన్న చిన్న విజయాలకే ఎగిరెగిరి పడుతున్న



బీజేపీ నేతలకు తగిన సమయంలో బుద్ధి చెప్తామన్నారు. సహనాన్ని అసమర్థతగా భావిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ కాంగ్రెస్, తెలంగాణ బీజేపీ ఏర్పడ్డాయంటే అది కేసీఆర్ భిక్ష అని తెలిపారు. సీఎం కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. నాటి ముఖ్యమంత్రులను ఉరికించిన చరిత్ర టీఆర్ఎస్ పార్టీకి ఉంది. ఆ విషయాన్ని బీజేపీ నాయకులు మరిచిపోవద్దు.. ప్రధానమంత్రి, కేంద్రమంత్రులను కూడా వదిలిపెట్టాం. మాటలు మాట్లాడే పరిస్థితి వస్తే.. తాము మీ కంటే ఎక్కువగా మాట్లాడుతామని హెచ్చరించారు. ఈ 20 ఏండ్లలో అనేక ఘటనలు చూశాం. అన్ని పరిస్థితులను నిలదొక్కుకొని ఈ స్థాయికి వచ్చామని కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కేసీఆర్ నిలబెట్టారు అని పేర్కొన్నారు. మిగతా 2లో..

## పూలే, అంబేద్కర్ రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయండి

విజయవాడ, ఫిబ్రవరి 12, ప్రజాపాలన :పూలే-అంబేద్కర్ రాజ్యాధికార సమితి పటిష్ట నిర్మాణానికి రాష్ట్రస్థాయి సదస్సును ఫిబ్రవరి14న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు



పూలే-అంబేద్కర్ రాజ్యాధికార సమితి CWC మెంబర్స్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, డాక్టర్ గూడూరి సీతామహాలక్ష్మి,డాక్టర్ పి.పరమశివన్ లు తెలిపారు. మిగతా 2లో..



## రైతులను మోసగిస్తున్న ప్రభుత్వాలు: రేవంత్‌రెడ్డి

నాగర్‌కర్నూలు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉరుకొండ మండలం జకునాలపల్లిలో రాజీవ్ భరోసా యాత్ర చేపట్టారు. ఈసందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులను నష్టపరిచే వ్యవసాయ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమయంలో రైతులకు మద్దతు ఇవ్వని వారు చరిత్ర హీనులవుతారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయ్యాయని రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తాము చెప్పిందే నిజమైంది: కిషన్‌రెడ్డి



ఢిల్లీ: టీఆర్ఎస్, ఎంఐఎం పొత్తుపై తాము చెప్పిందే నిజమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీఆర్ఎస్, ఎంఐఎం అధినేతలు వేరు కాదని.. ఇద్దరు ఒకటేనని విమర్శించారు. ఎంఐఎంకి సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులు వంగి వంగి సలాం చేస్తారని కిషన్‌రెడ్డి చెప్పారు. ఎంఐఎం కనుసన్నల్లో పోలీస్ అధికారుల నియామకాలు చేపట్టారన్నారు. జీహెచ్ఎంసీ అప్పులకుప్పగా మారిందని కిషన్‌రెడ్డి చెప్పారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులమయంగా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమాన్ని సీఎం కేసీఆర్ విస్మరించారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

## వాళ్లది లోపాయకారి ఒప్పందం: బండి సంజయ్



హైదరాబాద్: టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలది రాజకీయ వ్యభిచారమని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రేటర్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీతో సంబంధంలేదని సీఎం కేసీఆర్ చెప్పారని, మరి మేయర్ అభ్యర్థి ఎంపికలో ఎందుకు ఎంఐఎం మద్దతు తీసుకున్నారని ప్రశ్నించారు. వాస్తవానికి ఎంఐఎం మద్దతు లేకపోతే టీఆర్ఎస్ పార్టీకి 10 స్థానాలే వచ్చేవని అన్నారు. లోపాయకారి ఒప్పందం కుదుర్చుకునే.. ఎన్నికల్లో పోటీ చేశారని ఆరోపించారు. టీఆర్ఎస్ పోటీ చేసిన స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదన్నారు? పాతబస్తీలో ఎంఐఎం పార్టీని ఓడించాలని మిగతా 2లో..

## రూ.100 కోట్లతో ఫ్లడ్ రిలీఫ్ పనులు చేపట్టండి:ఎర్రబెల్లి



వరంగల్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో రోడ్లు, డ్రైనేజీలు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులను ఆదేశించారు. రూ.100 కోట్లతో ఫ్లడ్ రిలీఫ్ పనులు చేపట్టాలని, టెండర్లు పూర్తి చేయాలని, టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రి సూచించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనులపై మేయర్ గుండా ప్రకాశ్ రావు, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, కమిషనర్ పమేలా తో కలిసి హన్మకొండ లోని తన క్యాంప్ కార్యాలయం అర్ అండ్ బీ అతిథి గృహంలో సమీక్షించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..




# వ్యాపారులకే లాభం...

నల్గొండ, ఫిబ్రవరి 12, : కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లలో రైతులకంటే మిన్నగా వ్యాపారులే ఎక్కువ లబ్ధి పొందినట్టు తెలుస్తోంది. గతేడాది నవంబర్ 4వ తేదీన ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో సీసీఐ పత్తి కొనుగోళ్లు ప్రారంభించింది. 'పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్‌మిల్లులు, సీసీఐ బాధ్యులు నిబంధనలు పాటిస్తూనే రైతుకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని' మంత్రి పువ్వాడ అజరుకుమార్ వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖల అధికారులకు సూచించారు. తేమ శాతం, నాణ్యత ఆధారంగా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్ పత్తికి రూ. 5,825 రైతులకు దక్కేలా చూడాలన్నారు. గత ఖరీఫ్‌లో 1,01,675 హెక్టార్లలో రైతులు పత్తి సాగు చేశారు. 2,26,130 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం మేరకు 13 కొనుగోలు కేంద్రాలను సీసీఐ ఏర్పాటు చేసింది. 26,727 మంది రైతుల పేరుతో 7,69,759 క్వింటాళ్ల పత్తిని సీసీఐ కొనుగోలు చేయడం గమనార్హం. మధిర డివిజన్‌లోని కేవలం ఐదు కొనుగోలు కేంద్రాల ద్వారా 2,64,717 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. లక్ష్యానికి మించి సీసీఐ కొనుగోలు చేయడం ద్వారా రైతులకు లబ్ధి చేకూరితే సంతోషించాల్సిందే. కానీ ఇక్కడ రైతులకంటే ఎక్కువ దళారులకు లాభం చేకూరినట్టు ఆరోపణలు వస్తున్నాయి. వ్యవసాయశాఖ అధికారులు ఇష్టానుసారంగా అనుమతిపత్రాలు జారీ చేశారు. రాళ్లున్న భూములకు సైతం అనుమతులిచ్చారని ఆరోపణలు వస్తున్నాయి. పాస్‌బుక్ చూపిస్తే చాలు పంట సేద్యం చేయని భూములకు కూడా అనుమతులిచ్చినట్టు తెలుస్తోంది. వ్యాపారులు రైతుల పేరిట ఉన్న పాస్‌బుక్ తీసుకువచ్చి అధికారులకు అంతో ఇంతో ముట్టజెప్పి అనుమతిపత్రాలు పొందినట్టు సమాచారం. పలువురు అధికారులు వాస్తవంగా సంబంధిత భూముల్లో పంట ఉందో లేదో తెలుసుకోకుండానే అనుమతిపత్రాలు జారీ చేశారని సమాచారం. దళారులు రైతుల వద్దకు వెళ్లి తేమ, నాణ్యతను సాకుగా చూపి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. క్వింటాల్‌కు రూ. 3,500 వరకు చెల్లించి కొన్నారు. అదే పత్తిని రూ. 5,500 అంతకుమించి ధరకు సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్మినట్టు తెలుస్తోంది. ఈ లెక్కన క్వింటాల్‌కు రూ. 2,000 వరకు దళారీ లబ్ధి పొందినట్టు ఆరోప ణలున్నాయి. ఇందుకు జిన్నింగ్‌మిల్లుల నిర్వాహకులు సైతం సహకరించినట్టు తెలుస్తోంది. అరకొరగా రైతుల పత్తికొని అధిక మొత్తంలో వ్యాపారులు తెచ్చిన పత్తిని కొన్నట్టు సమా చారం. మార్కెటింగ్‌శాఖ చూసీచూడనట్టు వ్యవహరించిన ఫలితంగానే ఈ తంతు కొనసాగిందని ఆరోపణలున్నాయి. ఈ విషయంలో ఆ శాఖ అధికారులకు సైతం ముడుపులు అందినట్టు తెలుస్తోంది. మొత్తంగా "తిలా పాపం తలా పిడికెడు' అన్నట్టు వ్యాపారులు, వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖలు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం కలిసి రైతుకు చెందాల్సిన లాభాన్ని దళారులకు పంచినట్టు సమాచారం. దీనిపై విచారణ జరిపించాలని రైతుసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ దృష్టికి సైతం ఈ వ్యవహారం వెళ్లినట్టు తెలుస్తోంది. దీనిపై రాష్ట్రస్థాయి అధికారులు కూడా ఆరాతీసినట్టు తెలిసింది. వచ్చి దళారులు కొనుగోలు చేస్తున్నారు. ఆయా రైతుల పేర్లతో సీసీఐకి విక్రయిస్తున్నారు. రైతులు దళారులకు సహకరించొద్దు. అనుమతిపత్రాలు ఉంటేనే కొనుగోలు చేశాం. బినామీ పేర్లతో సీసీఐకి సరుకు అమ్మిన దళారులపై చర్యలు తీసుకుంటాంరైతులను ఆదుకోవాల్సిన సీసీఐ నిబంధనలను పక్కకు పెట్టి రైతులకు మద్దతు ధర చెల్లించాలి. అప్పుడే రైతులు దళారులకు అమ్ముకోకుండా ఉంటారు. ప్రతియేటా సీసీఐ కొనుగోళ్లలో ఇదే తంతు కొనసాగుతోంది. అధికారులు, దళారులు కుమ్మక్కై ఈ అక్రమ వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. సీపీఐ(ఎం), రైతుసంఘం ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లలో చోటుచేసుకుంటున్న గోల్ మాల్ పై ఆందోళనలు నిర్వహించాం. రైతుకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. రైతులకు లబ్ధి చేకూర్చే విషయంలో ప్రభుత్వం వైపు నుంచే ప్రధానంగా నిర్లక్ష్యం కొనసాగుతోందని రైతు సంఘం నేతలు ఆరోపిస్తున్నారు.

## వ్యాను తగిలి వ్యక్తికి గాయాలు



మధిర, ఫిబ్రవరి 12, ప్రజాపాలన :మధిర మండలం లోని కృష్ణాపురం గ్రామం వద్ద బైకు డిసిఎం వ్యాను తగిలి కర్రీ రఘురామ చౌదరి వయసు 32 సంవత్సరాలు ఇతను ఖమ్మంలోని ట్రు మాక్ హెల్త్ కేర్ లో ఉమా మహేశ్వరి డిస్ట్రిబ్యూటర్ లో మేనేజర్ గా పని చేస్తూ ఉంటాడు ఇతను ఈరోజు మధిరలోని ప్రైవేట్ హాస్పిటల్ లో కలెక్షన్ కోసం వచ్చి అతను మధిర నుండి బైకుపై ఖమ్మం వెళుతుండగా కృష్ణాపురం గ్రామం వద్ద ఎదురుగా డీసీఎం వ్యాను వచ్చి తగలడం తో అక్కడున్న పోలీస్ వారు108 కు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి 108 సిబ్బంది చేరుకొని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గజ్జలకొండ శివ నాగేశ్వరావు మరియు పైలెట్ఆనందరావు అతనికి కుడి కాలు కి మరియు కుడిచేయికి మొహం పైన గాయమైనది అతనికి ప్రథమ చికిత్స అందిస్తూ అతనిని సంజీవిని హాస్పటల్లో చేర్పించడం జరిగింది.

## రాష్ట్రంలో అధికారికంగా జరుపుకోనున్న మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 100వ జయంతి ఉత్సవాలు

విజయవాడ(ప్రజాపాలన):ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత దామోదరం సంజీవయ్య 100వ జయంతి ఉత్సవాలను రాష్ట్రంలో ప్రతీ జిల్లాలో అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు.కేంద్ర ప్రభుత్వ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత దామోదరం సంజీవయ్య 100వ జయంతి ఉత్సవాల కొరకు జీవో జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతీ జిల్లాలో కలెక్టర్ లు,జిల్లా మేజిస్ట్రేట్ లు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను జరుపుకోవాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:మాజీ మంత్రి బోడ జనార్ధన్



మందమర్రి ఫిబ్రవరి 12 ప్రజాపాలన: మందమర్రి మండలంలోని మున్సిపాలిటీ పరిదిలోని పలు కాలనీలలోని బడుగు బలహీన వర్గాల ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి బోడ జనార్ధన్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికి అందడం లేదని దీనితో వారు ఆవేదనకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. అదికారులు నిజమైన పేదలను గుర్తించి వారికి అవసరమైన సేవలు అందించిన నాడే బడుగు వర్గాలవారికి న్యాయం చేసిన వారు అవుతారని ఆయన అన్నారు. వెంటనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగేంత వరకు తాను వారి వెంట ఉంటానని ఆయన వారికి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరె ముల్ల పోషం, దుర్గరాజ్ మోకెనపల్లి బద్రి సత్యం చంద్రమౌళి పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: తెలంగాణలో ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి శుక్రవారం విడుదల చేసింది. ఉన్నత విద్యామండలి మొత్తం 7 కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ప్రస్తుతం మూడు ఎంట్రెన్స్‌లకు మాత్రమే తేదీలు ప్రకటించింది. మిగతావి డిగ్రీ పరీక్షలతో ముడిపడి ఉండటంతో పెండింగ్‌లో ఉంచింది. ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, పీఈసెట్ పరీక్షల తేదీలు ఇంకా ఖరారు కాలేదు. ఎంసెట్, ఈసెట్ పరీక్షలను జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

పరీక్షల షెడ్యూల్..

జూన్ 20న పీజీ ఈసెట్

జూలై 5 నుంచి 9 వరకు ఎంసెట్

జూలై 1న ఈ-సెట్

## ఆరోగ్యం, ఆనందం, మానసిక ప్రశాంత తో జ్ఞానధ్యాన శిక్షణ





బాలాపూర్ : ప్రజాపాలన : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని బాలాపూర్ లో డాక్టర్ బ్రహ్మర్షి పితమహా పత్రిజి స్థాపించిన పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆత్మ జ్ఞాన, ధ్యాన శిక్షణ కార్యక్రమాన్ని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. మేయర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు తప్పక ధ్యానాన్ని అలవరచుకోవలని, అప్పుడే మనం ప్రశాంతతతో పాటు ఆరోగ్యాన్ని పొందగలం అని ఆమె అన్నారు. ధ్యానం చేయడం వల్ల ప్రతి ఒక్కరికి అసాధ్యమైనది ఏకాగ్రతతో సాధ్య పడుతుందని అన్నారు.డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్ మాట్లాడుతూ.... శ్రద్ధతో జ్ఞానంతో విజ్ఞాన సంపాదించుకునే ధ్యానం లో జరుగుతుందని చెప్పారు. కోపం, బాధ, అసూయ, ద్వేషాలను తొలిగించుకోవాలంటే ప్రతి ఒక్కరికి జ్ఞాన ధ్యాన శిక్షణ అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, సీనియర్ పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్, అరుణ జ్యోతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య స్వచ్ఛ ఆటోలు హరితహర ట్యాంకర్స్ ప్రారంభం

### ఎమ్మెల్యే సంజయ్, కలెక్టర్ రవి, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రావణి





జగిత్యాల, ఫిబ్రవరి 12 (ప్రజాపాలన):జగిత్యాల పట్టణంలో వివేకానంద మినీ స్టేడియంలో స్వచ్ఛ - పారిశుధ్య జగిత్యాలే లక్ష్యంగా తడిచెత్త పొడిచెత్త స్వీకరించడానికి 14వ ఆర్థిక సంఘం నుండి పట్టణ నిధులు రూ. 1కోటి 53 లక్షలతో కొనుగోలు చేసిన 20 స్వచ్ఛ ఆటోలు, 2 హరితహార ట్యాంకర్లను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ డా.బోగ శ్రావణి ప్రవీణ్, కలెక్టర్ జి.రవి ప్రారంభించారు. ఎమ్మెల్యే మరియు మున్సిపల్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్ధ్య అవసరాల నిమిత్తం నూతనంగా 30 సానిటేషన్ సిబ్బందినికూడా తీసుకోడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గ్రామాలలో పట్టణాలలో పరిశుభ్రంగా ఉండాలని నూతనంగా డంపింగ్ యార్డులు ఏర్పాటుచేసి పట్టణ ప్రగతిలో భాగంగా ప్రతి వార్డును పరిశుభ్రంగా ఉంచుకోవలన్నారని చెప్పారు. మునిసిపాలిటీ వారు అందజేసిన చెత్తబుట్టలలో తడిపొడి చెత్తలను వేరుచేసి ఇంటి దగ్గరికి వచ్చే మున్సిపాలిటీ వాహనంలోనే వేయాలని తెలిపారు. రోడ్ల వెడల్పులో భాగంగా షెడ్లు కోల్పోయిన నిజమైన పేద వ్యాపారులకు నూతన షెడ్ల నిర్మాణానికి ప్రణాళికలు జరుగుతున్నాయని కలెక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, గట్టు సతీష్, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, కౌన్సిలర్స్, కో-ఆప్షన్ మెంబెర్లు, మున్సిపల్ కమిషనర్ మారుతిప్రసాద్, పట్టణ కౌన్సిలర్స్ సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మై ప్యాషన్ జిమ్ ను ప్రారంభించిన డా. కోట

మధిర, ఫిబ్రవరి 12, ప్రజాపాలన : మధిర లోని పుల్లకండం వారి వీధిలోని సలీం గారు ఏర్పాటు చేసిన మై ప్యాషన్ జిమ్ ను ఈరోజు ఖమ్మం జిల్లా దిశ కమిటీ సభ్యులు లిడా కోట రాంబాబులి గారు ప్రారంభించారు... ఈ సందర్భంగా డా కోట రాంబాబు గారు మాట్లాడుతూ.. మధిర లోని అన్ని ఎక్విప్మెంట్స్ తో జిమ్ ఏర్పాటు చేయడం చాలా ఆనందం. వ్యాయామం చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని, యువకులు అందరూ కూడా ఈ జిమ్ ఉపయోగించుకోవాలని అన్నారు... అనంతరం జిమ్ అధినేత సలీం గారు దంపతులు డా. కోట రాంబాబు గారు వారి సతీమణి డా. అరుణ కుమారి గారికి గజమాలతో సన్మానించారు... ఈ కార్యక్రమంలో నయీం గారు, మునుగోటి వెంకటేశ్వర్లు గారు, కోట జయరాజు గారు తదితరులు పాల్గొన్నారు....



## దీర్ఘ కాలిక సుస్థిర అభివృద్ధే లక్ష్యం:నిర్మల

(మొదటి పేజీ తరువాయి)

40 కోట్ల మందికి నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేసినట్లు తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన క్రింద పేదల కోసం 1.67 కోట్ల ఇళ్లను నిర్మించినట్లు చెప్పారు. పీఎం సౌభాగ్య యోజన క్రింద 2.67 కోట్ల ఇళ్ళకు విద్యుత్తు సదుపాయం కల్పించామన్నారు. గవర్నమెంట్ ఈ-మార్కెట్‌లో రూ. 8,22,077 కోట్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని, వీటిని ఎంఎస్‌ఎంఈలకు ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల సీతారామన్ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. దేశంలోని నిరుపేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై నిరంతరం విమర్శలు గుప్పించడం ప్రతిపక్ష పార్టీల్లోని కొందరికి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. తప్పుడు కథనాలను సృష్టించి, ప్రభుత్వం కేవలం సంపన్నులైన మిత్రుల కోసమే పని చేస్తోందని ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వాళ్లది లోపాయకారి ఒప్పందం: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

టీఆర్ఎస్ ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నించారు. అందుకే ప్రజలు టీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పారని, అయినా సిగ్గురాలేదన్నారు. భాగ్యనగరాన్ని దోచుకోవాలంటే టీఆర్ఎస్‌కు ఎంఐఎం మద్దతు అవసరమన్నారు. అయితే భాగ్యనగరాన్నిఏ విధంగా కాపాడుకోవాలో బీజేపీకి తెలుసునని బండి సంజయ్ అన్నారు.

## చట్టాలు రద్దు చేశాకే చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలా చేయడం ద్వారా ధర విషయంలో బడా వ్యాపారులకు పూర్తి అధికారం ఇచ్చినట్లయిందని ఆయన విమర్శించారు. నూతన సాగు చట్టాల ద్వారా ఒకే వ్యక్తి పంట ధరను నిర్ణయించే అవకాశం ఉందని, ఒకే సంస్థ వీటిని విక్రయించే వీలుందని, ఇలా చేస్తే పేద రైతులు ఏంకావాలో చెప్పాలని డిమాండ్ చేశారు. సాగు చట్టాలతో చిన్న వ్యాపారులు ఎలాంటి వ్యాపారమూ చేయడానికి అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు.

## సహనాన్ని అసమర్ధతగా భావించొద్దు :కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ పరిపాలనాదక్షుడు అని కేంద్రమంత్రులే చెప్పారు. వందశాతం సాగు, తాగునీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని కేంద్రం చెప్పిందన్నారు. ఆనాడు కాంగ్రెస్ 9 గంటల కరెంట్ అని చెప్పి.. ఏ ఒక్క రోజు కూడా 6 గంటల కరెంట్ కూడా ఇవ్వలేదన్నారు. అర్ధరాత్రి కరెంట్ ఇచ్చి రైతుల ప్రాణాలతో చెలగాటమాడారు అని ధ్వజమెత్తారు. ఇవాళ టీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. దేశంలో 24 గంటల కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీలతో రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అని తేల్చిచెప్పారు. ప్రతి గ్రామంలో అందర్నీ కలుపుకుపోవాలన్నారు. టీఆర్ఎస్ పార్టీ అందరి పార్టీ అని పేర్కొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు విషయంలో అగ్రభాగాన ఉండాలని స్థానిక కార్యకర్తలకు కేటీఆర్ పిలుపునిచ్చారు.

## రూ.100 కోట్లతో ఫ్లడ్ రిలీఫ్ పనులు చేపట్టండి:ఎర్రబెల్లి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, రూ. 36కోట్లతో మడికొండలో చేపట్టిన బయో మైనింగ్ డంపింగ్ యార్డు పనులను చేపట్టాలన్నారు. జీహెచ్ఎంసి నుంచి ఇద్దరు డీఈఈ లను డిపుటేషన్ పై పంపించారని తెలిపారు. పీఆర్ శాఖ నుంచి మూడు మంది ఏఈ లకు తోడుగా మరో ముగ్గురు ఏఈ లను డిపుటేషన్ మీద నియమించుకోవాలని మంత్రి చెప్పారు. మడికొండలోని ఐటీ ఏరియా లో త్రీ స్టార్ హోటల్ నిర్మాణం కోసం 10ఎకరాల స్థలం సేకరించాలని సూచించారు. ఈ స్థలం లో హైదారాబాద్ లోని హైటెక్స్ లాగా మంచి హోటల్ నిర్మాణం జరగనుంది. మామునూరు విమానాశ్రయానికి రైతులు - ప్రభుత్వానికి మధ్య స్థల మార్పిడి తో అవసరమైన పూర్తి స్థల సేకరణ పై కేంద్రానికి రాసిన లేఖ కు రెండు మూడు రోజుల్లో అనుమతులు వస్తాయని, అవి రాగానే, విమానాశ్రయ స్థలాన్ని అప్పగిస్తామని మంత్రికి అధికారులు వివరించారు.మరోవైపు నగరంలో ఓపెన్ జిమ్ లు, 38 జ%శీ%క్షన్ల, గ్రీన్ జంక్షన్ల ఏర్పాటు, లక్ష్మీపురం లో సమగ్ర వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల ఏర్పాటు, నైట్ షెల్టర్లు, సెంట్రల్ లైటింగ్ డివైడర్స్ కలరింగ్, ఆర్ట్స్ కాలేజ్, పబ్లిక్ గార్డెన్స్ వంటి చోట్ల వాకింగ్ ట్రాక్స్ ఏర్పాటు వంటి పలు అంశాల్లో అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇక పోతన ఆడిటోరియం పునరుద్ధరణ, కాళోజీ కళాక్షేత్రం, ఏకశిలా పార్క్, భద్రకాళి బండ్, ఓరుగల్లు చరిత్ర, పూర్వ వైభవాన్ని చాటి చెప్పే, నగరానికి నాలుగు వైపుల స్వాగత తోరణాల ఏర్పాటు వంటి అనేక అంశాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్షించారు.

## పూలే, అంబేద్కర్ రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మహనీయులు బుద్దుడు... మహాత్మ జ్యోతి రావుపూలే....భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ల ఆలోచనా విధానంతో

నూతన పద్ధతులతో ....

వినూత్నమార్గాలలో....తెలుగు రాష్ట్రాలలో మహాజనులను చైతన్యపరిచి..పూలే-అంబేద్కర్ ఆశించిన రాజ్యాధికారం కొరకు ఏర్పడిన గొప్పసంస్థ..పూలే- అంబేద్కర్ రాజ్యాధికార సమితి.

అనంతరం వారు మాట్లాడుతూ...ఫూలే-అంబేద్కర్ రాజ్యాధికార సమితి సలహాదారులు డాక్టర్ కె.శివభాగ్యారావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించనున్నట్టు తెలిపారు.బహుజనులను రాజ్యాధికారం దిశగా పయనించేలా...ఆంధ్రప్రదేశ్ లోని బహుజనులకు రాజకీయ చైతన్యం తెస్తూ...వారిని చట్టసభల్లో ప్రవేశింపచేసేందుకు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు.కాగా ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ లోని అన్నిప్రాంతాలనుండి ఫూలే-అంబేద్కర్ ఆలోచనా విధానాలను,సిద్ధాంతాలను విస్తృత పరచాలనుకునే మహాజనులు సదస్సులో పాల్గొనవలసిందిగా వారు పిలుపునిచ్చారు.

# లోటస్ పాండ్ టూ ఖమ్మం...

ఖమ్మం, ఫిబ్రవరి 12,:దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె, ప్రస్తుత ఏపీ సీఎం సోదరి వై.ఎస్. షర్మిల దూకుడు పెంచారు. తెలంగాణలో నూతన పార్టీ ఏర్పాటు చేసేందుకు ఆమె కసరత్తు వేగవంతం చేశారు. గత రెండు రోజుల క్రితం నల్గొండ జిల్లాకు చెందిన వైఎస్ ఆర్ అభిమానులతో లోటస్ ఫాండ్‌లోని ఆమె నివాసంలో భేటీ అయిన షర్మిల.. గురువారం ఖమ్మం జిల్లాకు చెందిన వైఎస్ఆర్ అభిమానులతో భేటీ అయ్యారు. తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల వారిగా ఆమె ఈ భేటీలు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అయితే ఖమ్మంలో ఈనెల 21న వైఎస్ ఆర్ అభిమానులతో ఆత్మీయ సమ్మేళనంలో షర్మిల పాల్గొనున్నారు. తెలంగాణలో షర్మిల కొత్త పార్టీ పెట్టే విషయంపై ఇప్పటివరకు స్పష్టత ఇవ్వలేదు.



అయితే ఆమె జిల్లాల వారిగా ఉన్న వైఎస్ఆర్ అభిమానులతో భేటీ అవుతున్నారు. మొన్న నల్గొండ జిల్లా, నేడు ఖమ్మం జిల్లా వైఎస్ ఆర్ అభిమానులతో షర్మిల భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ పెడితే ఏ విధివిధానాలతో వెళ్లాలి, ఎలాంటి స్టాండ్ తీసుకోవాలి.. మన వెంట వచ్చేది ఎంత మంది అనే విషయాలపై ఈ భేటీల్లో షర్మిల ఆరాతీస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో వైఎస్ఆర్ అభిమాన ఘనం భారీగా ఉంది. అయితే వారంతా రాజశేఖరరెడ్డి వారసుడు ఏపీ సీఎం జగన్ అనే భావిస్తున్నారు. దీంతో ఏపీలో జగన్ గెలుపొందిన సమయంలో ఇక్కడ సంబురాలు చేసుకున్నారు. ప్రస్తుతం వై.ఎస్. షర్మిల ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డితో సంబంధం లేకుండా కొత్త పార్టీ పెడుతున్నట్లు ఇప్పటికే స్పష్టమైంది. షర్మిల కొత్త పార్టీపై వైసీపీ ప్రభుత్వ వ్యవహారాల ఇన్‌ఛార్జి సజ్జల రామకృష్ణారావు స్పందిస్తూ.. షర్మిల నిర్ణయాలకు, వైసీపీకి ఎలాంటి సంబంధం లేదని, ఆమెకు వైసీపీ మద్దతు ఉండదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇన్నాళ్లు జగన్‌ను వైఎస్ ఆర్ వారసుడుగా భావిస్తున్న వైఎస్ ఆర్ అభిమనాలు.. ఒక్కసారిగా షర్మిలకు మద్దతు ప్రకటిస్తారా లేదా అన్న అంశం ఆసక్తికరంగా మారింది. అయితే షర్మిల్, ఆమె భర్త అనిల్ కుమార్‌లు తెలంగాణలో గ్రౌండ్ వర్క్ చేసుకున్న తరువాతనే ప్రజల్లోకి వచ్చేందుకు సిద్ధమైనట్లు ప్రచారంసాగుతుంది. ఈ క్రమంలోనే జిల్లాల వారిగా వైఎస్ ఆర్ అభిమానులతో షర్మిల్ భేటీ అవుతున్నారు. ముఖ్యంగా ఆమె ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో రాజన్న రాజ్యం లేదని, రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపింది. రాజన్నరాజ్యం తెచ్చేందుకే తాను తెలంగాణ రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నట్లు తెలిపింది. ఇదే విషయాన్ని ఖమ్మం జిల్లా వైఎస్ ఆర్ అభిమానులతో భేటీలోని ఆమె స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. 21న ఖమ్మంలో వైఎస్సార్ అభిమానులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిద్దామని, పోడు భూముల అజెండాగా ఖమ్మంలో సమ్మేళనం నిర్వహిద్దామని ఈ భేటీలో పేర్కొన్నట్లు సమాచారం. 21న లోటస్ ఫాండ్ నుంచి భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా బయలుదేరి వైఎస్ షర్మిల ఖమ్మం వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు.

# పల్లెప్రగతితో గ్రామ వికాసం

?గొల్లపల్లి, పిబ్రవరి 12 (ప్రజాపాలన):?గొల్లపల్లి మండలం వెంగళపురం గ్రామంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ధర్మపురి నియోజకవర్గ పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వారి ఆదేశాల మేరకు పల్లెప్రగతితో గ్రామ ?వికాసం, సర్పంచ్ గుండ రమ్య అధ్యక్షత న గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅధితిగా పాల్గొన్న ఎంపీపీ నక్కశంకర్ జడ్పీటీసీ జలందర్, ఎంపీడీఓ జనార్ధన్, ఎంపీ ఓ వెంకటేశ్వర రెడ్డి, గ్రామ వికాసం బృందం సభ్యులతో వాడవాడలా తిరిగి సమస్యలు గుర్తింపు ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించబడతాయి అని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపీటీసీ రాజన్న, ఉపసర్పంచ్ మల్లారెడ్డి,తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు బొంకంటి రవి, కార్యదర్శి ఎస్డీ నయిమోద్దీన్, ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ టెన్షన్ లో గులాబీ బాస్

హైదరాబాద్, ఫిబ్రవరి 12, : రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా, ఆసరా పింఛన్లు, దళితులకు మూడెకరాల భూమి, కేసీఆర్ కిట్ తదితరాలు పాత పథకాలు... ఉద్యోగులకు పీఆర్సీ, నిరుద్యోగ భృతి, పింఛన్ లబ్దిదారుల వయో పరిమితి తగ్గింపు, నూతన రేషన్ కార్డులు ఇవన్నీ ముమ్ముందు కచ్చితంగా అమలు చేయాల్సిన కార్యక్రమాలు. అంటే పాత వాటిని కచ్చితం గా అమలు చేయాల్సిన స్థితి, కొత్తగా మరికొన్నింటికి విధిగా నిధులు కేటయించాల్సిన పరిస్థితి. ఈ రెండింటినీ ఎలా సమతూకం చేయాలి. తద్వారా బడ్జెట్‌ను ఏ విధం గా రూపొందించాలనే అంశం పై ఆర్థికశాఖ ఉన్నతాదికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. కరోనాతో ఆర్థిక పరిస్థితి ఇబ్బంది కరంగా మారిన నేపథ్యంలో ఈసారి వాస్త వాల ప్రాతిపదికన పద్దును రూపొందించాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. అందులో భాగంగా బడ్జెట్‌ను గతం కంటే కుదించాలంటూ ఆయన ఉన్నతాధికారులకు సూచించిన సంగతి విదితవే. అంటే కేటాయింపులను చాలావరకూ తగ్గించాల్సి ఉం టుంది. ఇదే సమయంలో పథకాలకు మాత్రం ఎక్కడా కోతలు విధించకుండా చూడాల్సిన పరిస్థితి. ఇదే ఇప్పుడు సర్కారుకు పితలాటకంగా మారింది. ఆర్థికశాఖకు ఇది కత్తిమీద సాములాగా మారింది. ఇప్పటికే కాళేశ్వరం, మిషన్ భగీరథ తదితర కార్పొరేషన్ల పేరిట ప్రభుత్వం 2020 చివరి నాటికి సుమారు రూ.35వేల కోట్ల మేర అప్పులు చేసింది. వీటన్నింటినీ బడ్జెటేతర నిధులుగాచూపిన సర్కారు.. తానే స్వయంగా వాటికి గ్యారెంటీ ఇచ్చింది. మరోవైపు ఇప్పటికే ఉన్న రూ.2.50లక్షల కోట్ల అప్పుపై ఏడాదికి రూ.14 వేల కోట్ల వడ్డీలను చెల్లిస్తున్నది. ఇవిగాక ఆరోగ్యశ్రీ, హాస్టళ్ల మెస్ బిల్లులు, స్కాలర్‌షిప్పులు, పాలీహౌస్‌లు, గ్రీన్‌హౌస్‌లు, వ్యవసాయ ట్రాక్టర్ల సబ్సిడీలు, విద్యుత్ సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు...ఇలా ఇవన్నీ కలిసి దాదాపు రూ.25 వేల కోట్ల వరకూ పేరుకు పోయాయి. టీఆర్ఎస్ తొలిసారి అధికారంలోకి వచ్చిన 2014 నుంచి 2018 వరకూ రుణమాఫీ చేశారు. ఇందుకోసం మొత్తం నాలుగు



విడతల్లో రూ.17 వేల కోట్లను విడుదల చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీఎం కేసీఆర్ రుణమాఫీని అమలు చేస్తామంటూ ప్రకటించారు. కానీ గత రెండేండ్ల కాలంలో కేవలం ఈ పథకం కోసం ఒక దఫాలో మాత్రమే డబ్బును విడుదల చేశారు. ఇంకా మూడు విడతల నిధులను విడుదల చేయాల్సి ఉంది. ఇందుకోసం రూ.12 వేల కోట్లను కేటాయించాలి.నిధుల సమీకరణకు సంబంధించి సర్కారు కు ఇప్పటికీ కొన్ని అవకాశాలున్నట్టు ఆర్థికశాఖ వర్గాలు చెబుతు న్నాయి. వాటిలో ఒకటి కరోనా వల్ల కేంద్రం రాష్ట్రాలకు రుణ పరిమితిని పెంచటంతో తెలంగాణ ప్రభుత్వానికి 6వేల కోట్ల మేర అదనపు నిధులు రానున్నాయి. ఇక రెండోది నిరుపయోగం గా ఉన్న ప్రభుత్వ భూములు, ఆస్తులను గుర్తించి వాటిని అమ్మటం. ఇవిగాక కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులను కొద్దికాలంపాటు చెల్లించకుండా ఆపేయటం ద్వారా 'ఆర్థిక' గండం నుంచి ప్రస్తుతానికి తప్పించుకోవచ్చని ఆయా వర్గాలు

# కార్యదర్శులకు కంప్యూటర్ కష్టాలు

నల్గొండ, ఫిబ్రవరి 12, :పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాభివృద్ధి సమాచారాన్ని ఏరోజుకారోజు నమోదు చేసి రాష్ట్ర కేంద్రానికి పంపాలన్న నిబంధన కార్యదర్శులకు మెడకు కత్తికట్టిన చందంగా తయారైంది. మండలానికి ఒకే కంప్యూటర్ కేటాయించడంతో సమాచారాన్ని అప్‌డేట్ చేసేందుకు వాళ్లు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీ కావు. మరోవైపు రోజువారీ సమాచారం కచ్చితంగా పంపాల్సిందేనని అధికారుల ఒత్తిడి రోజురోజుకీ పెరిగిపోతున్నది. ఈ పంచాయతీ పోర్టల్‌లో ఊరికి చెందిన ఏ సమాచారమన్నాయినా రోజువారీగా నమోదు చేయాలనే నిబంధనను రాష్ట్ర సర్కారు తీసుకొచ్చింది. దీంతో రాష్ట్రంలో గ్రామకార్యదర్శులందరూ తమ గ్రామ పరిధిలో పనిచేసే పంచాయతీ కార్మికులకు సంబంధించిన అటెండెన్స్ రిపోర్టు, ఆ రోజు చేపట్టిన పారిశుధ్య పనుల వివరాలు, ఇతర అభివృద్ధి పనుల సమాచారాలు ప్రతిరోజూ నమోదు చేస్తున్నారు. వివరాల నమోదు ఆధారంగానే పనిని తీరును అంచనాగట్టి మార్కులు వేస్తామనీ, మార్కుల్లో మంచి పర్ఫామెన్స్ చూపించిన వారినే పర్మినెంట్ చేస్తామని గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్ని కష్టాలు ఎదురైనా తప్పనిసరిగా సమాచారాన్ని కార్యదర్శులు అప్‌డేట్ చేస్తున్నారు. సవాలక్ష నిబంధలు పెట్టిన పంచాయతీరాజ్ శాఖ మండలానికి ఒకే కంప్యూటర్‌ను ఏర్పాటు చేయించి మమా అనిపించింది. ఒకరే ఆపరేటర్ ఉండటంతో కార్యదర్శులు తమ గ్రామానికి సంబంధించిన సమాచారాన్ని అప్‌డేట్ చేయడానికి ఎంపీడీఓ కార్యాలయాల్లో క్యూ కడుతున్నారు. కొందరైతే గంటల తరబడి వేచి ఉండలేక నెట్ సెంటర్లలో సొంత డబ్బులు పెట్టుకుని పనిచేయించుకుంటున్నారు. మరికొన్ని చోట్ల ఆపరేటర్లు కార్యదర్శుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్న పరిస్థితి కూడా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు కార్యదర్శులు రెండు, మూడు రోజులకోసారి ఎంట్రీ చేయిస్తున్న పరిస్థితి కూడా ఉంది. అయితే, 'మంత్లీ యాక్టివిటీ స్టేట్‌మెంట్ ఆఫ్ గ్రామ పంచాయతీ' మాడ్యుల్‌లో ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి చివరి తేదీ వరకు రోజువారీగా పనుల వివరాలు నిర్దిష్టంగా నమోదు చేయట్లేదనీ, తప్పనిసరిగా ఆ పనిచేయాల్సిందేనని జనవరి 31న పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ రఘునందన్‌రావు మరోసారి ఆదేశాలు జారీ చేశారు. దీంతో తాము చేసిన పనిని ఏ రోజుకారోజు కార్యదర్శులు కచ్చితంగా నమోదు చేస్తున్నారు. హరితహారం కింద పెట్టిన మొక్కల పర్యవేక్షణ కూడా కార్యదర్శులకే అప్పగించిన విషయం విదితమే. దీంతో మొక్కలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎన్ని మొక్కల్లో ఎదుగుదల ఉంది? ఎదుగుదల లేకపోతే కారణమేంటి? మొక్కల ఎదుగుదలకు ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలేంటి? హరితహారం నర్సరీల నిర్వహణ, మొక్కల పంపిణీ, నీళ్లు పట్టిన మొక్కల సంఖ్య సమాచారాన్ని కూడా నిర్దిష్టంగా ఎంట్రీ చేస్తున్నారు. ఊడ్చిన రోడ్ల విస్తీర్ణం, శుభ్రం చేసిన డ్రెయినేజీ కాల్వ పొడవు, వీధిదీపాల నిర్వహణ, పల్లె ప్రగతి పనులు, జారీచేసిన సర్టిఫికెట్ల సమాచారం, గ్రామపంచాయతీకి వచ్చిన ఆదాయం, ఆరోజుకైన ఖర్చు, గ్రామసభల నిర్వహణను అప్‌లోడ్ చేసేందుకు సాయంత్రం పూట కార్యదర్శులంతా విధిగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయాలకు క్యూ కడుతున్నారు.

# సగం మందికి అందని రైతు బంధు

నిజామాబాద్, ఫిబ్రవరి 12,:రాష్ట్రంలో రైతులందరికీ రైతు బంధు సాయం అందడం లేదు. వారి పేరున భూమి ఉన్నా, సాగు చేస్తున్నా కూడా పెట్టుబడి సాయం రావడం లేదు. పాస్?బుక్కుల్లోని వివరాల్లో తప్పులున్నవారు, కొత్తగా భూమిని కొన్నవారు కలిపి సుమారు 12 లక్షల మందికి ఈ యాసంగిలో రైతు బంధు సొమ్ము రాలేదు. కేవలం గత ఏడాది యాసంగిలో రైతు బంధు అందినవారికే సర్కారు ఈసారి కూడా ఇస్తోంది. మిగతావారికి మొండిచెయ్యి చూపింది. ఖర్చు తగ్గించుకోవాలన్న ఉద్దేశంతోనే ఇట్లాంటి తిరకాసు పెడుతోందని రైతులు మండిపడుతున్నారు. ఈ ఏడాది యాసంగి ప్రారంభం నాటికి 59 లక్షల రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదైయ్యాయి. కొన్నేళ్లుగా వ్యవసాయ భూములు కొనుగోలు చేసిన వారంతా మ్యూటేషన్ చేయించుకున్నారు. కొందరు రైతులు చనిపోవడంతో వారి వారసులు విరాసత్ కోసం అప్లై చేసుకుని తమ పేరిట పాస్ పుస్తకాలు తీసుకున్నారు. ఇక రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనలో తప్పులు దొర్లినవారి పాస్?బుక్కుల్లో మార్పులు చేశారు. మొత్తంగా వీరంతా వ్యవసాయశాఖ శాఖ ఫీల్డ్? అధికారులకు తమ వివరాలు అందించారు. బ్యాంకు పాస్ బుక్?లు, ఆధార్ కార్డుల వివరాలు ఆన్‌లైన్‌లో అనుసంధానం చేసుకున్నారు. కానీ గత ఏడాది ఇచ్చినవారికే రైతు బంధు సొమ్ము ఇవ్వాలన్న సర్కారు నిర్ణయంతో.. వారందరికీ పెట్టుబడి సాయం అందకుండా పోయింది. 2018 యాసంగిలో 1.31 కోట్ల ఎకరాలకు సంబంధించి 49.03 లక్షల మంది రైతులకు రైతు బంధు అందింది. ఎకరానికి రూ. 4 వేల చొప్పున రూ.5,244 కోట్లను ఇచ్చారు. ఈ ఏడాది యాసంగిలో 1.45 కోట్ల ఎకరాల భూములకు సంబంధించి 59 లక్షల మంది రైతుల పేర్లు నమోదయ్యాయి. కానీ గతంలో సొమ్ము అందిన 49.03 లక్షల మందినే పరిగణనలోకి తీసుకున్నారు. ఇందులోనూ మరణించినవారు, భూములు అమ్ముకున్నవారు కలిపి మరో లక్షన్నర మందికి కోత పడినట్టు అంచనా. అంటే యాసంగిలో కోటీ 23 లక్షల ఎకరాలకు సంబంధించిన 47.5 లక్షల మందికి మాత్రవే సొమ్ము అందుతుందని.. మిగతా 11.5 లక్షల మంది సాయం కోల్పోయారని అధికార వర్గాలే చెప్తున్నాయిరూల్స్? పెట్టి, కోతలు వేసి లెక్కతేల్చిన 47.5 లక్షల మంది రైతులకు కూడా పూర్తిగా సొమ్ము అందని పరిస్థితి నెలకొంది. వీరందరికీ ఎకరా రూ. 5 వేల చొప్పున ఇవ్వాలంటే.. సుమారు రూ. 6,150 కోట్లు అవసరం. కానీ సర్కారు రూ.5,100 కోట్ల నిధులకు మాత్రమే ఓకే చెప్పింది. అంటే ఇంకో రూ.1,050 కోట్లు తక్కువపడతాయి. సర్కారు ఇటీవలే రైతు బంధుకు రూ.3 వేల కోట్లు విడుదల చేసింది. రెండు, మూడెకరాల్లోపు భూములున్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి. ఈసారి అదనంగా మరో 50 వేల మంది రైతులకు కోత పడినట్టేనని అంటున్నారు. రైతుబంధు ప్రారంభించినప్పటి నుంచీ కూడా అందరు రైతులకు పూర్తిగా పెట్టుబడి సాయం అందడం లేదు. ప్రతి సీజన్‌లో రైతుల సంఖ్యకు కోత పడుతోంది. గత సీజన్‌లో అందనివారికి ఈసారీ ఇచ్చేది లేదని ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో సర్కారు ప్రకటించింది. ఇట్లా 2018?19లో రెండు సీజన్లు కలిపి 14 లక్షల మందికి కోత పెట్టింది. 2019?20 ఖరీఫ్?లోనూ ఎనిమిది లక్షల మందికి రైతు బంధు అందలేదు. యాసంగిలోనూ 11.5 లక్షల మందికి రావడం లేదని తేల్చారు.

# నిధులు లేక నీరసంగా డబుల్ ఇళ్లు

హైద్రాబాద్, ఫిబ్రవరి 12,: గ్రేటర్ హైదరాబాద్‌లో లక్ష డబుల్ ఇండ్ల నిర్మాణ పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఇప్పటి వరకు పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయి. దాదాపు రూ.900కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో సదరు కాంట్రాక్టర్లు ఐదు నెలలుగా పనులు బంద్ చేశారు. జీహెచ్ఎంసీలో రూ.90 కోట్లు లేక దాదాపు 40 వేలకుపైగా ఇండ్లు తుది దశలో ఆగాయి. లబ్దిదారుల జాబితా ఎంపిక కానందున అటు కేంద్రం వాటా కూడా రాలేదు. నిధులు లేక ఇండ్ల నిర్మాణం ఆగడంతో.. బస్తీలను ఖాళీ చేసిన పేదలు ఇంటి అద్దెలు భరించలేక అవస్థలు పడుతున్నారు. గ్రేటర్‌లోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో 114 ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపడుతోంది. మొత్తం రూ.8,598 కోట్లతో 97,953 డబుల్ ఇండ్ల పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి నాలుగేండ్లు గడిచినా ఇప్పటి వరకు 8,620 ఇండ్లను మాత్రమే పూర్తి స్థాయిలో నిర్మించింది. అందులో 108



ఇండ్లను మాత్రమే ప్రారంభించారు. మరో 8,512 ఇండ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. నిర్మాణ పనులను పూర్తి చేసుకుని దాదాపు 46,279 ఇండ్లు ఫినిషింగ్ దశలో ఉన్నాయి. అయితే, ఆ ఇండ్లకు ఫినిషింగ్ పనులు చేయడానికే రూ.90 కోట్లు అవసరం అవుతాయని అధికారులు అంచనా. ఈ మొత్తం లేకపోవడంతో అవి కాస్తా నిలిచిపోయాయి.గ్రేటర్‌లో 114 ప్రాంతాలకుగాను 47 ప్రాంతాల్లో ఇన్‌సిటూ కింద 9,454 ఇండ్లు, 67 ఖాళీ స్థలాల్లో 88,491 ఇండ్లను నిర్మిస్తున్నారు. వీటికోసం రూ.8598 కోట్లు అవసరమని ప్రభుత్వ అంచనా. అందులో ఇప్పటి వరకు రూ.5,136కోట్లు ఖర్చు చేశారు. కానీ, 8,620 ఇండ్లు మాత్రమే పూర్తయ్యాయి. మిగతా 89,333 ఇండ్లు ఆయా దశల్లో ఉన్నాయి. అయితే, ఈ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి చేసిన పనులకే ఆయా కాంట్రాక్టర్లకు దాదాపు రూ.900 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే, కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్కో ఇంటికి రావాల్సిన రూ.లక్షన్నర వాటా ప్రకారం మొత్తం రూ.1500 కోట్లు అందాల్సి ఉంది. కానీ, లబ్దిదారుల జాబితాను ఎంపికతోపాటు ఆన్‌లైన్ చేయక పోవడం కారణంగా.. ఆ నిధులను కేంద్రం నిలిపేసింది. దీంతో డబుల్ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ సకాలంలో నిధులు ఇవ్వకపోవడంతో పనులు ఆగిపోయాయి. బల్దియా ఖజానాలో నిధుల్లేక డబుల్ ఇండ్లు నిలిచిపోయాయి. డబుల్ ఇండ్లు పూర్తవ్వకపోవడంతో స్థానిక బస్తీ ప్రజలు కార్పొరేటర్లపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నారు. డబుల్ ఇండ్ల కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేయాలంటూ బల్దియా కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులు, కమిషనర్, మేయర్ చుట్టూ కార్పొరేటర్లు తిరుగుతున్నారు. బస్తీలను ఖాళీ చేసిన ప్రదేశాల్లోనైనా బిల్లులు మంజూరు చేయాలని కోరుతున్నారు. బాగ్‌లింగంపల్లి లంబాడ తండాలో 234 ఇండ్లకు రూ.5 కోట్లు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, ఇక్కడి బస్తీ ప్రజలు ఖాళీ చేయడంతో ప్రతినెలా వారికి అద్దెలుభారంగా మారుతున్నాయంటున్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 13, ఫిబ్రవరి 2021

# కర్కశకాలంలో చిలుకపలుకులు

పాలకులు పురమాయిస్తే పాటలు పాడటమేమిటి? ఇప్పుడైతే అటువంటి ఆదేశానికి ఆక్షేపణ తెలిపేవారు లేకపోవచ్చేమో గానీ ఒకప్పుడు ఉన్నారు. మధురగీతాలను లలితంగా, మృదువుగా ఆలాపించి కోట్లాది శ్రోతల హృదయాలను పరవశింపజేసిన గాయకుడు కిశోర్‌కుమార్ ఆ ధీరోదాత్తులలో ఒకరు. కిశోర్ ప్రతిభ ఆయన శ్రావ్యగళానికి మాత్రమే పరిమితం కాదు. 1970 దశకం మధ్యనాళ్ళలో అత్యవసర పరిస్థితి విధించిన ఇందిరాగాంధీ ప్రభుత్వం తన 20 అంశాల కార్యక్రమ ప్రచారానికి బాలీవుడ్ ప్రముఖుల తోడ్పాటును ఆశించింది. యువజన కాంగ్రెస్ ర్యాలీలో పాటకచేరీ చేయమని కిశోర్‌ను కోరింది. ఆయన తిరస్కరించారు. బాలీవుడ్ ప్రస్తుత ప్రముఖులకు, కిశోర్‌కు ఎంత తేడా! కిశోర్ ధిక్కారాన్ని సహించని నాటి సమాచార, ప్రసారశాఖ మంత్రి విద్యాచరణ్ శుక్లా ఆకాశవాణి, దూరదర్శన్‌లో ఆ గాయకుడి పాటల ప్రసారంపై నిషేధం విధించారు! ఆ 'చీకటి రోజుల్లో' ప్రభుత్వానికి తలవంచని హిందీ చలనచిత్ర సీమ ప్రముఖుల జాబితాలో కిశోర్‌తో పాటు దేవ్‌ఆనంద్, మనోజ్‌కుమార్, శతృఘ్నసిన్హా తదితరులు కూడా ఉన్నారు. ఇలాంటి వారిలో మరొకడు బిషన్ సింగ్ బేడీ. వర్తమాన భారతీయ క్రికెట్ దిగ్గజాలకు చాలాకాలం క్రితమే ఆ ఎడమచేయి స్పిన్నర్ తన అసమాన ప్రతిభతో క్రీడాభిమానులను అలరించారు. అంతేకాదు, అధికారవర్గాలతో అనేక సందర్భాలలో తగాదాపడ్డారు. అయితే అది –తన కోసం కాదు, ఆటకోసం, సహచరుల కోసం సుమా! టోర్నమెంట్ పర్యటనలలో ఉన్న క్రికెటర్లకు ఇచ్చే భత్యాలు అరకొరగా ఉండడాన్ని బేడీ ప్రశ్నించారు. ఒక టెస్ట్ మ్యాచ్‌లో ఆడడంపై నిషేధం విధించడం ద్వారా క్రికెట్‌బోర్డు ఆయన్ని శిక్షించింది. మరో సందర్భంలో రక్తం గడ్డకట్టే శీతాకాలంలో తన టీమ్‌కు వేణ్ణీళ్ల సదుపాయం కల్పించాలని బేడీ డిమాండ్ చేశారు. ఇంగ్లీష్ ఫాస్ట్‌బౌలర్ జాన్ లెవర్ ఆట నియమాలకు విరుద్ధంగా వ్యాజ్‌లైన్‌ను ఉపయోగించుకోవడం పట్ల ఆక్షేపణ తెలుపడంతో బేడీ తన ఇంగ్లీష్ కౌంటీ కాంట్రాక్ట్‌ను కోల్పోవలసి వచ్చింది. నిన్న గాక మొన్న ఫిరోజ్ షా కోట్లా మైదాన్‌లో దివంగత బీజేపీ నేత అరుణ్ జైట్లీ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే నిర్ణయాన్ని బేడీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆ స్టేడియంలోని ఒక స్టాండ్‌కు తన గౌరవార్థం పెట్టిన తన పేరును తొలగించాలని కూడా నిక్కచ్చిగా కోరారు. అధికారవర్గాలపై తిరుగుబాటు చేసేందుకు బిషన్ సింగ్ బేడీ ఎన్నడూ సంకోచించలేదు. మరి నేటి భారత్‌లో కిశోర్‌కుమార్, బిషన్‌సింగ్ బేడీలతో పోల్చదగ్గ వారు ఏరీ? ప్రజాహితానికి విరుద్ధంగా ఉన్న ప్రభుత్వ నిర్ణయాలను నిలదీసేందుకు మనకాలం వెండితెర వేల్పులు, క్రికెట్ దిగ్గజాలు ఎందుకు వెనుకాడుతున్నారు? పాలకులకు అతి వినయాన్ని చూపుతున్నారేల? కొత్త వ్యవసాయచట్టాలకు వ్యతిరేకంగా బాలీవుడ్ బాద్షాలు, క్రీడారంగ విఖ్యాతులు ఇటీవల ఇంచుమించు ఒకే విధమైన ట్వీట్లను వెల్లువెత్తించడమే వారి చెంచాగిరీకి ఒక తాజా ఉదాహరణ. వేలాది అన్నదాతల ఆత్మహత్యలు దేశాన్ని కలవరపరిచిన వేళ కించిత్ సానుభూతి తెలుపనివారు రైతుల నిరసనలపై హఠాత్తుగా తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు! దేశ రాజధాని సరిహద్దుల్లో రెండున్నర నెలలుగా ఆందోళన చేస్తున్న రైతులకు మద్దతుగా అమెరికా జనప్రియ గాయని రిహనా ట్వీట్‌కు వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాలలో సాగుతున్న (కేంద్రప్రభుత్వ ప్రేరిత) ప్రచారంలో మన సినిమా సెలబ్రిటీలు, క్రీడారంగ దిగ్గజాలు కూడా భాగస్వాములయ్యారు! తద్వారా వారు తమను తాము స్వతంత్ర ఆలోచనాశక్తి లేనివారుగా నిరూపించుకున్నారుబీ పాలకుల ఆజ్ఞలను శిరసావహించే అల్పులుగా కుదించేసుకున్నారు. అసలే 'ఇమేజ్ మేనేజ్‌మెంట్'కు ఎనలేని ప్రాధాన్యమిచ్చే ప్రభుత్వం. ఆపై సర్వశక్తిమంతమైన రాజ్యవ్యవస్థ. ప్రభువుల ఆదేశాలను పాటించని పక్షంలో తీవ్ర, అనూహ్య పర్యవసానాలను ఎదుర్కోవలసి రావడం ఖాయం. మరి మన సూపర్‌స్టార్‌లు ప్రభుత్వ ప్రచారంలో భాగస్వాములు కావడంలో ఆశ్చర్యం లేదు. ఇది పూర్తిగా, 2014 అనంతర పరిణామమేమీ కాదు. జనరంజక సంస్కృతీ దిగ్గజాలను తమ పట్టులో ఉంచుకోవడం లేదా కనీసం వారి తోడ్పాటుతో తమ ప్రయోజనాలను సాధించుకోవడానికి ప్రయత్నించడమనేది అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు ఒక ప్రీతికరమైన వినోద సల్లాపం. నెహ్రూ హయాంలో హిందీ చలన చిత్ర సీమలో కాంగ్రెస్‌కు భావజాలపరమైన ప్రాబల్యముండేది. నెహ్రూ, ఇందిరాగాంధీలు రాజ్‌కపూర్, దిలీప్ కుమార్, నర్గీస్‌దత్ మొదలైన వారితో సన్నిహిత సంబంధాలను కలిగివుండేవారు. బలరాజ్ సాహ్నీ నుంచి షబనా ఆజ్మీ దాకా దశాబ్దాల పాటు వామపక్షాలకు కూడా సినిమా, నాటకరంగాలలో మంచి పలుకుబడి ఉండేది. ఇప్పుడు సమాజంలో సామాజిక వైషమ్యాలు, భావజాలపరమైన విభేదాలు పెరిగిపోయాయి. ఈ సామాజిక వాస్తవాలు సినిమా రంగంలో కూడా ప్రతిబింబిస్తున్నాయి. ప్రతి ఒక్క అనుపమ్ ఖేర్‌కు ఒక నసీరుద్దీన్ షా ఉన్నాడుబీ ఒక కంగనా రనౌత్‌కు దీటుగా తాప్సీ పన్ను వెలుగొందుతోందిబీ ఒక మాధుర్ భండార్కర్‌కు సమానంగా ఒక అనురాగ్ కాశ్యప్ ఉన్నాడు. రాజ్యవ్యవస్థ సైద్ధాంతిక సహప్రయాణికులకు రక్షణ సమకూరుస్తూ, తన విమర్శకుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నప్పుడు ప్రభుత్వాధినేతకు అనుకూలంగా ఉండే ధోరణులే అమితంగా ఉండడం కద్దు. కళా, క్రీడారంగాలలో ఈ ధోరణులు ఇప్పుడు నిస్సిగ్గుగా వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా తమ స్వతంత్ర భావాలతో వ్యవహరించే వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు కొరవడి సమస్యలు చుట్టుముడుతున్నాయి. ప్రభుత్వ నిర్ణయాలు, విధానాలను మన సెలబ్రిటీలు గుడ్డిగా ఎందుకు సమర్థిస్తున్నారు? అలా సమర్థించని పక్షంలో పాలకుల నుంచి కక్ష సాధింపు చర్యలకు గురి కావలసివస్తుందేమోనన్న భయమే ప్రధాన కారణం. దీనివల్ల వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామిక విలువలు అర్థరహితమైపోతున్నాయి. ఒక నిరంకుశ రాజ్యవ్యవస్థ సర్వత్రా తన అధికారాలను చెలాయిస్తుంది. దాని ఒత్తిళ్ల నుంచి ఎవరికీ ఎటువంటి మినహాయింపు ఉండదు. విద్యాచరణ్ శుక్లా లాంటి రాజకీయవేత్తలు నేటి మన రాజకీయవ్యవస్థలో చాలా పెద్దసంఖ్యలో ఉన్నారు. అధికారాన్ని దుర్వినియోగ పరచడమనేది వారి స్వతస్సిద్ధ స్వభావమనేది మనం విస్మరించలేని వాస్తవం. సంపన్నులు, ప్రముఖులను తమ దారిలోకి తెచ్చుకోవడానికి దర్యాప్తుసంస్థలు, ఇతర వ్యవస్థలను అక్రమపద్ధతుల్లో ఎంతగా ఉపయోగించుకోవాలో అంతగా ఉపయోగించుకోవడానికి వారు వెనుదీయరు. గత ఏడాది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రియా చక్రవర్తి కేసే ఇందుకొక ఉదాహరణ. రాజ్యవ్యవస్థ తన ఎదురులేని అధికారాలను ఉపయోగించి హిందీ చలనచిత్ర జగత్తును తీవ్ర భయాందోళనలకు గురి చేసింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు ఎప్పుడు తమ ఇంటికి వస్తారోనని బాలీవుడ్ ప్రముఖులు భయపడిపోవడం జరిగింది. ఇటువంటి బెదిరింపులకు పాల్పడుతున్నది అధికారంలో ఉన్న రాజకీయ శ్రేణులు మాత్రమే కాదు. చట్టవిరుద్ధ నిఘా బృందాలు, రాజ్య ప్రాయోజిత సామాజిక మాధ్యమాల సైన్యాలతో పాటు కొంతమంది ఆకతాయి పౌరులు కూడా సైబర్ సాంకేతికతల దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. సమాజంలో హింసాకాండను రెచ్చగొడుతున్నారు. వీరందరి ఉమ్మడి లక్ష్యం తాము విశ్వసిస్తున్న అధిక సంఖ్యాకుల జాతీయవాదాన్ని మరింత బలోపేతం చేయడమే. ఈ ప్రబల ధోరణి భావ స్వేచ్ఛను తీవ్రంగా నిరోధిస్తోంది. భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసిన వారందరినీ జాతివ్యతిరేకులుగా ముద్రవేస్తోంది. హాలీవుడ్‌లో మెరిల్ స్ట్రీప్ లాంటి నటీమణులు సత్యాన్ని మాట్లాడేందుకు జంకడం లేదు. అక్కడ వారికేమీ సమస్యలు ఎదురుకావడం లేదు. మరి మన దేశంలో ప్రజల పక్షాన మాట్లాడుతున్న వారు నానా వేధింపులకు గురి కావలసివస్తోంది. కొన్ని సంవత్సరాల క్రితం మన సమాజంలో పెరిగిపోయిన అసహన ధోరణులను బాలీవుడ్ నటులు షారుఖ్ ఖాన్, అమీర్‌ఖాన్ ఖండించినప్పుడు ఏమి జరిగిందో గుర్తు చేసుకోండి. హిందూత్వ భావజాల అనుయాయులు వీధుల్లోకి వచ్చి తీవ్ర నిరసనలకు దిగారు. ఉభయ ఖాన్‌ల 'దేశ భక్తి'ని ప్రశ్నించారు! ఆ ఇరువురి సినిమాలను బాయ్‌కాట్ చేస్తామని బెదిరించారు. వారు నటించిన వాణిజ్యప్రకటనలను ఉపసంహరించుకోవాలని వాటి ప్రాయోజితులపై ఒత్తిడి తెచ్చారు. షారుఖ్, అమీర్‌ఖాన్ బ్రాండ్ల విలువను కూల్చివేసేందుకు అన్నివిధాల ప్రయత్నించారు. ఆ ఇరువురితో సినిమాలను నిర్మిస్తున్నవారికి తీవ్ర సమస్యలు కల్పించేందుకు ప్రయత్నించారు. ఈ కారణంగానే మరాఠా ప్రజల మనో భావాలను దెబ్బతీశారన్న ఆరోపణ నెదుర్కొన్న ప్రముఖ నిర్మాత, –దర్శకుడు కరణ్‌జోహార్ తన 'వేక్ అప్ సిద్' సినిమా విడుదలకు ముందు స్వయంగా రాజ్ థాక్రే వద్దకు వెళ్ళి క్షమాపణలు చెప్పారు. తాజా కలం: ప్రభుత్వ అనుకూల వైఖరి వహించడం సినిమా ప్రముఖులకు అనివార్యమవుతోంది. మరి ప్రభుత్వ మద్దతుపై తక్కువగా ఆధారపడిన చాంపియన్ క్రికెటర్ల విషయమేమిటి? క్రికెట్ బోర్డులో ఒక కీలక అధికారి, ఈ దేశంలోని రెండో అత్యంత శక్తిమంతుడైన వ్యక్తి కుమారుడు కదా. మరి మ్యాచ్‌కు ముందు టీమ్ సమావేశాలలో మన క్రికెటర్లు కొత్త వ్యవసాయ చట్టాల గురించి కాక ఇతర అంశాల గురించి చర్చిస్తారని మనం నిజంగా అనుకోగలమా?

# నిజమైన సంపద అంటే తెలుసుకుందాం




పెద్దపెద్ద భవంతులు, ఎకరాలకొద్దీ పొలాలు, విలాసవంతమైన జీవితం, ఖరీదైన వాహనాల్లో ప్రయాణం, డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయడం సంపదగా పరిగణిస్తాం. డబ్బుతోనే గొప్పతనం, గౌరవం వస్తాయనే ఆలోచన కొంతవరకు వాస్తవమే అయినా నిజమైన సంపద ఇది కాదు!మనిషి ఏదైనా సాధించడానికి శరీరమనే ఉపాధి కావాలి. ఇది ఉన్నంతవరకే మనమేమి చేయాలనుకున్నా, ఏ లక్ష్యాన్ని చేరాలనుకున్నా సాధ్యమయ్యేది. అందువల్ల దీన్ని జాగ్రత్తగా పోషించుకోవాలి. అందుకే పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఇహపర సాధనకు సాధనం ఈశరీరమే. కష్టకాలంలో మన పక్కన స్నేహితులను కలిగి ఉండటమన్నది, ఎంతో గొప్ప సంపద. సంస్కారవంతులుగా, జ్ఞానవంతులుగా మనల్ని తీర్చిదిద్దేది చదువు. విచక్షణ, వివేకాలనే చక్షువులనిచ్చి మనిషిని సన్మార్గంలో పయనించేటట్లు చేస్తుంది. తన పుట్టుకకు ఇతర ప్రాణుల పుట్టుకకు భేదాన్ని తెలుసుకునే మేధనిస్తుంది. ఈ సకల చరాచర సృష్టిలో తన స్థానాన్ని, ప్రాముఖ్యాన్ని, కర్తవ్యాన్ని మనిషికి బోధపరచేది చదువే. అది చాలా విలువైన సంపద. మనిషి ఒంటరిగా జీవించలేడు. ఎదుటివారితో ఎలా మసలుకోవాలో, ఎలా సంభాషించాలో ప్రథమంగా తన కుటుంబ సభ్యులనుంచి, తన పెద్దలనుంచి గ్రహించాలి. వారి సత్ప్రవర్తనను అలవరుచుకోవాలి. అది సమాజంలో తోటివారితో ప్రవర్తించే తీరుపై ప్రతిబింబించి సత్ఫలితాలనిస్తుంది. సంబంధ, బాంధవ్యాలను నిలుపుకొనే విధంగా మన ప్రవర్తన ఉండాలి. అప్పుడే మన బంధాలు హాయిగా సాగిపోతాయి. అందరినీ కలుపుకొనే స్నేహపూర్వక ప్రవర్తన మనకు ఐశ్వర్యం లాంటిదే. సంపదంటే ధనాన్ని ఎక్కువగా సంపాదించడం కాదు. మంచినీళ్లప్రాయంగా ఖర్చు చేయడం అంతకన్నా కాదు. అలాగని ఎక్కువగా పొదుపు చేయడమూ కాదు! సంపాదన ఒక స్థాయికి చేరుకున్న తరవాత ఇక సంపాదించవలసిన అవసరంలేదన్న భావన కలగడం. దాన్నే తృప్తి అంటారు.

అది మనిషికి కలగనినాడు అశాంతికి గురవుతాడు. మనశ్శాంతి కరవవుతుంది. కంటిమీద కునుకే ఉండదు. తృప్తి కొంతమందికే దక్కే అరుదైన సంపద. తమ సృజనతో అద్భుతమైన రచనలు చేసేవారు, నిష్ణాతులైన కళాకారులు, రోగుల ప్రాణాలు కాపాడే వైద్యులు, ప్రయోగశాలలో అహరహం పరిశోధనలు చేస్తూ మానవాళికి ఉపకరించే అనేక వస్తువులకు రూపకల్పన చేసే శాస్త్రవేత్తలు, భావితరాలను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే అధ్యాపకులు, ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో దేశాన్ని రక్షించే సైనికులు... ఏ దేశానికైనా విలువైన సంపద. మహాపురుషులందించిన జ్ఞానసంపద, మన పూర్వీకులందించిన విజ్ఞానం, పెద్దలు మనకోసం ఏర్పరచిన సదాచారాలు, సత్సంప్రదాయాలు, మన జీవితానికొక క్రమశిక్షణను, పథాన్ని ఇస్తాయి. వాటిని పాటిస్తూ, వారు చూపిన ధర్మపథంలో కొనసాగడమే ఆ వారసత్వ సంపదకు మనమివ్వగలిగే నిజమైన గౌరవం. అది ఘనమైన సంపద. దాన్యశృంఖలాలను బద్దలుచేసి దేశమాతకు స్వేచ్ఛా ఊపిరులూదడంలో తమ ధన, మాన, ప్రాణాలను కోల్పోయిన ఎందరో త్యాగధనులు తరతరాలు మనసులో నిలుపుకోవలసినవారు. వారు జాతికి అమూల్యమైన సంపద. 'మనిషి కడవరకు తోడు ఉండాల్సిదేమిటి?' అని యక్ష ప్రశ్నల్లో యక్షుడు ధర్మరాజును అడుగుతాడు. మనోబలమని సమాధానమిస్తాడు యుధిష్ఠిరుడు. మనవెంట ఎవరున్నా, ఎంత సంపద ఉన్నా మనోబలానికి సాటిరావు. మనిషి తుదిశ్వాస వరకు ఉండవలసిన ఈ సుగుణం ఎంతో అద్భుత సంపద. సంపద అనగానే మనకు వచ్చే లౌకిక దృష్టి, భావనల నుంచి బయటపడి నిజమైన సంపదను గుర్తెరగాలి. జీవితానికొక ఔన్నత్యం చేకూరేదప్పుడే!

రావుల రాజేశం,
కరీంనగర్
జిల్లా. 9848811424.

# స్వయంకృతాపరాధ రాజకీయం

'జెర్రిపోతు (కాంగ్రెస్)ను చంపేశారు.... నీరుకట్టె (టీడీపీ)ను నమ్మకుండా చేశారు... వానపాములు(సీపీఎం, సీపీఐ, టీజేఎస్) ఉనికే లేకుండా చేసేశారు... ఇప్పుడు తాచుపాము(బీజేపీ) రావడంతో పారిపోయారు' ఇదీ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై, ఆ పార్టీకి విధేయుడిగా పేరున్న అధికారి వ్యక్తం చేసిన అభిప్రాయం. ఈ వ్యాఖ్యలు వందశాతం నిజమే. తెలంగాణలో ఒక అరాచకం(టీఆర్ఎస్)ను ఎదుర్కొనేందుకు సమాజం ఉన్మాదం వైపు వేస్తున్న అడుగులు, పోకడలపై అవి పరోక్షంగా ఆక్రోశాన్ని వ్యక్తం చేస్తున్నాయి. బెంగాల్‌లో దీదీ అనుసరించిన విధానమే తెలంగాణలో కేసీఆర్ అనుసరిస్తున్నారు. బెంగాల్‌లో సీపీఎంకు వ్యతిరేకంగా దీర్ఘకాలిక పోరాటం చేసిన మమతా బెనర్జీకి, నందిగ్రామ్‌లో టాటా (నానో)కు వ్యతిరేకంగా చేసిన పోరాటం తిరుగులేని అధికారాన్ని కట్టబెట్టింది. ఆ అధికారంతో విపక్షాలు, ప్రధానంగా సీపీఎంతో పాటు ఇతర వామపక్షాలను, కాంగ్రెస్ పార్టీని నామరూపాల్లేకుండా చేసేందుకు దీదీ ప్రయత్నం చేశారు. సీపీఎం, కాంగ్రెస్‌లను లేకుండా చేస్తే భవిష్యత్ అంతా తనదేనని ఆమె అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలకు దీదీ తన చర్యలతో దోహదం చేశారు. ఒక అరాచకాన్ని ఎదుర్కోవాలంటే మరో ఉన్మాదం దరికి చేరకతప్పదనే భావనతో ఉన్న బెంగాల్ సమాజం ప్రస్తుతం బీజేపీ వైపు చూస్తోంది. త్రిపురలో కూడా కాంగ్రెస్ సీపీఎంకు ప్రత్యామ్నాయం కాలేదని భావించిన ఆ పార్టీ శ్రేణులు బీజేపీ వైపు వెళ్లాయి. ఫలితంగా ఆ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక ఇప్పుడు బీజేపీ దృష్టంతా తెలంగాణ మీదే కేంద్రీకృతమై ఉంది. ఫలితంగా ఆ పార్టీ రాష్ట్రంలో బలంగా వేళ్లూనుకుంటోంది. టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాడడానికి తగిన శక్తిసామర్థ్యాలు తమ పార్టీలకు లేకపోవడంతో, అధికారపక్షపు రాజకీయాన్ని, ప్రధానంగా ముఖ్యమంత్రి కేసీఆర్ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వారంతా సైద్ధాంతిక విబేధాలను కూడా పక్కనపెట్టి బీజేపీ వైపు చూస్తున్నారు. తెలంగాణలో బీజేపీ, మజ్లిస్ బలపడినా పరవాలేదు కానీ, కాంగ్రెస్‌కు ఉనికే లేకుండా చేయాలనే పట్టుదలతో కేసీఆర్ కొన్నేళ్లుగా రహస్యప్రణాళికను బలంగా అమలుచేస్తున్నారు. దీనికి కేంద్రంలోని బీజేపీ సహకారం కూడా ఎక్కువగానే ఉండటం గమనార్హం. 2014 ఎన్నికల తర్వాత ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనే వంకతో ఓటుకు నోటు కేసును బూచిగా చూపించి కేసీఆర్ కాంగ్రెస్, టీడీపీ, చివరికి సీపీఐను కూడా నామరూపాల్లేకుండా చేసే ప్రయత్నం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ అధికారంలో ఉండగా జరిగిన ఫిరాయింపులతో కన్నీళ్లు పెట్టుకున్న ఆయన ఇప్పుడు వైఎస్‌లాగా మారి ప్రత్యర్థి పార్టీలను, ప్రధానంగా తనకు ఏ మాత్రం ప్రమాదం లేని రాజకీయపక్షాలను తొక్కి బీజేపీకి జీవం పోశారు. కాంగ్రెస్, టీడీపీల్లో కేసీఆర్‌ను బలంగా వ్యతిరేకించే వర్గాలన్నీ ప్రస్తుతం బీజేపీ బాట పడుతున్నాయి. 2019 ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకున్న తర్వాత కూడా కేసీఆర్ 2014 నాటి ఫార్ములానే అమల్లో పెట్టారు. రాష్ట్రంలో 19 సీట్లను గెలుచుకున్న కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారు. ఆ పార్టీకి చెందిన 13 మంది ఎమ్మెల్యేలతో పాటు టీడీపీ నుంచి ఒకరిని, ఇద్దరు ఇండిపెండెంట్లను కూడా టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, సీపీఐ వంటి పార్టీలను ప్రజలు విశ్వసించకుండా చేయడంలో ఆయన పూర్తి విజయం సాధించారు. ఇక 2014లో గెలిచాక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్ ఇచ్చినంత సమర్థన దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా ఇవ్వలేదు. రాష్ట్రపతి ఎన్నికల్లో స్వయంగా రామ్‌నాథ్ కోవింద్‌కు తొలుత మద్దతు ఇచ్చింది కేసీఆరే. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కూడా ఆయన ఆ విషయంలో ముందే ఉన్నారు. నోట్ల రద్దు జరిగాక అయితే బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కేసీఆర్‌తో సమర్థన విషయంలో పోటీపడలేకపోయారు. జీఎస్టీ బిల్లుకు ఆమోదం తెలిపిన తొలి రాష్ట్రం సైతం తెలంగాణనే. ఇక తాజాగా, సమాచార హక్కు సవరణ చట్టంతో పాటు ఎన్ఐఏ సవరణ బిల్లును, ఆర్టికల్ 370 రద్దును టీఆర్ఎస్ గట్టిగా సమర్థించింది. ఇక కీలకమైన ట్రిపుల్ తలాక్ బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతుంటే టీఆర్ఎస్ సభ్యులు సభలో కాకుండా సెంట్రల్‌హాలులో కూర్చోవడం ద్వారా, ఆ బిల్లు నెగ్గడంలో పరోక్షంగానైనా ప్రధాన భూమిక పోషించారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మకుండా చేస్తే తనకు ఎదురు ఉండదని కేసీఆర్ అనుసరించిన వ్యూహం వల్ల తర్వాత కాలంలో ఆయనకే ఎదురుదెబ్బ తగిలింది. నిజామాబాద్‌లో ఆయన కుమార్తె కవిత, కరీంనగర్‌లో సీఎం బంధువు, కీలక అనుచరుడు బి.వినోద్ ఓటమి చెందడం ద్వారా, బీజేపీ ఎదుగుదలకు తన విధానాలతో కలిగించిన ప్రోత్సాహం ఎలాంటి ఫలితాన్ని ఇచ్చిందో తెలిసివచ్చింది. అయినప్పటికీ ఇంకా బీజేపీకి రహస్య మిత్రుడిగానే ఉంటూ రాష్ట్రంలో ఆ పార్టీ ఎదుగుదలకు కేసీఆర్ ఎర్రతివాచీ పరుస్తున్నారు. దుబ్బాక ఉపఎన్నికల్లో బీజేపీ సంచలన విజయం నమోదు చేసుకోగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కీలక సీట్లను దక్కించుకోవడం దానిఫలితమే. వాస్తవానికి, బీజేపీ అధికారంలో లేనప్పటికీ ఆ పార్టీ భావజాలం బలంగా అమలవుతున్నది తెలంగాణలోనే. జిల్లాల పేర్లు చూసుకున్నా, ప్రాజెక్టుల పేర్లను గమనించినా, చివరికి ఆలయాల నిర్మాణం, పూజలు, యాగాలు... ఏవి చూసిన కూడా బీజేపీ పాలిత రాష్ట్రాల కన్నా ఆ భావజాలం ఇక్కడ ఎంత బలంగా అమలవుతోందో అవగతమవుతుంది. అయినా తెలంగాణను తదుపరి బెంగాల్‌లాగా మార్చాలని బీజేపీ ప్రకటించడం విశేషం. బీజేపీ రాజకీయ ఎదుగుదలలో పరోక్షంగా గులాబీ దళపతి నిర్ణయాలు, ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. ఇక రాష్ట్రంలో రెండే రాజకీయాలు వర్గాలు ఉంటాయి. ఒకటి టీఆర్ఎస్‌ను బలపరిచే వర్గం, ఇంకొటి ద్వేషించే వర్గం. ద్వేషించే వర్గానికి బీజేపీయే ప్రాతినిథ్యం వహించేలా గులాబీ పార్టీ నిర్ణయాలున్నాయి. తెలంగాణలో బీజేపీ ఎదుగుదల కచ్చితంగా టీఆర్ఎస్ స్వయం కృతపరాధమేననేది జగమెరిగిన సత్యం.



## అభివృద్ధి పనుల పై మంత్రి తో సమావేశమైన ఎమ్మెల్యే

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, పిబ్రవరి12, ప్రజాపాలన :హైదరాబాద్ లోని అరణ్య భవన్ లో అటవీ , దేవాదాయ శాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో శుక్రవారం ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆయన నియోజకవర్గానికి సంభందించిన పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని అర్ అండ్ బీ రోడ్లు, నేషనల్ హైవే 63 అటవీశాఖ అనుమతుల మంజూరు, చెన్నూర్ – భీమారం మధ్యలో గల జోడువాగుల వద్ద ఏర్పాటు చేస్తున్న "అంబేద్కర్ అర్బన్ ఎకో ఫారెస్ట్ పార్క్ " అభివృద్ధి, క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో గల "గాంధారి వనం" అభివృద్ధి, వేలాల గుట్టపై ఉన్న "శ్రీ మల్లికార్జున స్వామివారి" ఆలయ అభివృద్ధికి కొరకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు తదితర అంశాలపై మంత్రి తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ అటవీ అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు.. విప్ బాల్క సుమన్ అడిగిన అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పిసిసిఎఫ్ శోభ , అడిషనల్ పిసిసిఎఫ్ డోబ్రియెల్,అర్%డ% బీ ఎస్ఈ,ఈఈ, నేషనల్ హైవే ఈఈ తదితరులు పాల్గొన్నారు.

## మధిర అంబారుపేట చెరువులో పడి యువకుడు మృతి




మధిర, ఫిబ్రవరి 12, ప్రజాపాలన :ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి పెయింటర్ మృతి. ఖమ్మం జిల్లా మధిర మండలం అంబారుపేట చెరువులో ప్రమాదవశాత్తు కాలు జారి పడి పెయింటర్ 35సంవత్సరాల కోట చంద్రయ్య రోజు వారి పనిలో భాగంగా సమాధులకు రంగులు వేసి పని ముగించుకొని వస్తూ తూ చెరువు వద్దకు వచ్చి కాళ్లు శుభ్రపరుస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి గల్లంతు కావడంతో పోలీసులు ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో మృతదేహాన్ని గజ ఈతగాళ్లు గంట పాటు శ్రమించి బయటకు తీశారు కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## గ్రంధాలయ చైర్మన్ ఎంపీడీఓ కి వినతి పత్రం

వలిగొండ ప్రజాపాలన మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం అభివృద్ధికి సహకరించాలని స్థానిక ఎంపీడీఓ గీతారెడ్డికి గ్రంథాలయ చైర్మన్ పబ్బు వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో పాఠకులకు కనీస సౌకర్యాలు లేవని పాఠకుల అవసరాలకు అనుగుణంగా గ్రందాలయ అభివృద్ధికి సహకరించాలని ఆయన ఎంపిడిఓ ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి కేదారీశ్వర్,పిట్టల ఆంజనేయులు,కన్నెకంటి శ్రీనివాస చారి,తెడ్ల రాజు,మస్కు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# నిర్దేశిత సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**కార్యకర్తల విస్తృత సమావేశంలో సభ్యత్వం నమోదు**

**జిల్లాలోనే మొదటి సభ్యత్వం నమోదు చేసుకున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాపాలన ) : నిర్దేశిత సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తేజ వేడుక వేదికలో పట్టణ అధ్యక్షుడు డి.ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి తెరాస పార్టీ జనరల్ సెక్రెటరీ ఎంపి పి.రాములు, జిల్లా ఇంచార్జ్ జహాంగిర్ పాషాల సమక్షంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జిల్లాలోనే మొదటి సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు కలిగి, ప్రమాదానికి గురైన ప్రతి ఒక్కరికీ తెలంగాణ ప్రభుత్వం ప్రమాద భీమా నగదును అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి నిర్దేశిత సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని అధిగమిద్దామని పిలుపునిచ్చారు. అందుకు గాను బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కార్యకర్తలు, నాయకులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా పనిచేసి నమోదు ప్రక్రియ విజయవంతం చేయాలని సూచించారు. సిఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్ళి సభ్యత్వాన్ని నమోదు చేయాలని చెప్పారు. సమావేశంలో మర్పల్లి మండలం కొంషట్పల్లి గ్రామానికి చెందిన శోభకు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు అందించే ప్రమాద బీమా కింద మంజూరైన రెండు లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్య మౌళిక వసతుల సంక్షేమ శాఖ చైర్మన్ నాగేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ నర్సింలు గుప్త, స్టేట్ జనరల్ సెక్రెటరీ శుభప్రద్ పటేల్, జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి, జడ్పిటిసి ప్రమోదిని రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ హాఫీజ్, జడ్పిటిసి లు, ఎంపిపిలు, ఏఎంసి చైర్మన్లు, పిఏసిఎస్ ఛైర్మన్లు, నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచుల సంఘం అధ్యక్షులు, రైతు బంధు అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, ఎంపిటిసిలు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గుట్ట లో ఆచార్య షూటింగ్



ఖమ్మం ఫిబ్రవరి 12 ప్రజాపాలన : ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఆచార్య సినిమా షూటింగ్ సింగరేణి బొగ్గు గనులకు పుట్టినిల్లు అయిన బొగ్గుట్ట (ఇల్లెందు) లో మార్చి 7 నుండి 15 వరకు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఖమ్మం నగరంతో పాటు ఇల్లెందు ఏరియాలో షూటింగ్ నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో ఇటీవల చిత్ర దర్శకుడు కొరటాల శివ చర్చించారు. అందులో భాగంగానే శుక్రవారం ఇల్లందు ఏరియాలో దర్శకులు. చిత్ర యూనిట్ కు చెందిన కొందరు. షూటింగ్ కు సంబంధించిన లొకేషన్స్ పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కు కలుసుకొని షూటింగ్ కు సంబంధించిన అంశాల పై చర్చించారు. బొగ్గు గనుల ప్రాంతం లో పర్యటించి లొకేషన్స్ పరిశీలించారు. ఇల్లందు ఇతర చిత్రల షూటింగ్ లకు సైతం అనువైనది కొరటాలశివ అన్నారు. మెగాస్టార్ చిరంజీవి .రాంచరణ్ తదితరుల పై చిత్రీకరణ జరపనున్నట్లు శివ తెలిపారు. మార్చి 7 నుండి 15వ తేదీ వరకు జరగనున్న షూటింగ్ కి సంబంధించి అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటామని, ఆచార్య సినిమా షూటింగ్ ఇల్లందులో జరగడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే హరిప్రియ ఆనందం వ్యక్తం చేశారు. లొకేషన్స్ పరిశీలన కార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరి సింగ్ నాయక్. ఇల్లందు మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు. వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా .సింగరేణి ఏరియా జి ఎం .తదితరులు పాల్గొన్నారు.

# పత్తి గట్టయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుంది

## ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, పిబ్రవరి 12 ప్రజా పాలన : పత్తి గట్టయ్య చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పత్తి గట్టయ్య క్లాత్ షోరూం ప్రాంగణంలో ఆయన కుమారుడు పత్తి వెంకటేష్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా సమయంలో పత్తి గట్టయ్య ట్రస్ట ద్వారా నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలతోపాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. జిల్లాలో సికిల్ సెల్ ,తలసేమియా వ్యాధిగ్రస్తులు చాలా మంది ఉన్నారని ,వీ రంతా రక్తలేమి తో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారి కోసం రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన రక్త నిధి ని వారికి ఉపయోగించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పత్తి గట్టయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ తన తండ్రి ఆశయాన్ని కొనసాగిస్తానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు సాధ్యమైనంత వరకు నిరుపేదలకు సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మోతే కనకయ్య, మహేందర్ , సాగర్, కుమార్,రాజు పాల్గొన్నారు.



## కుటుంబ సభ్యుల చెంతకు చేరిన కుమారుడు



బాలాపూర్ : ప్రజాపాలన : గత నాలుగు సంవత్సరాల క్రింద మతిస్థిమితం లేని వ్యక్తి మిర్దుల్ కత్రియ వయసు 25 సం పని కోసం హైదరాబాద్ వచ్చి పని దొరకక పోవడంతో మానసిక ఒత్తిడికి లోనై ములుగు జిల్లా పరిధి లో దీనస్థితిలో తిరుగుతుండగా అక్కడి సబ్ రిజిస్టర్ తస్లిమ్ స్థానిక పోలీసుల ద్వారా హైదరాబాదులో ఉన్న మాతృదేవోభవ అనాధాశ్రమంలో చేర్పించడం జరిగింది. అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టి గిరి అతనికి (మిర్దుల్ కత్రియ) ఎర్రగడ్డ లోనీ మెంటల్ కేర్ హాస్పిటల్ లో వైద్య చికిత్సలు అందించారు. గట్టు గిరి మాట్లాడుతూ..... కొన్ని నెలల తర్వాత మతిస్థిమితం లేని అతని గురించి ఆరాతీయగా అతడు తెలిపిన వివరాలు స్పష్టంగా లేకపోవడంతో అక్కడున్న అమీర్ పేట్ ఆధార్ ప్రాంతీయకేంద్రానికి తీసుకెళ్లి గతంలో ఆధార్ కార్డు నమోదు చేయించుకున్న వ్యక్తి అయినందుకు బయోమెట్రిక్ ఫింగర్ ప్రింట్స్ సహాయంతో ఆధార్ కార్డు పై ఉన్న అస్సాం రాష్ట్రం , జిల్లా గొలపర, తాలూకా దుద్నే, గ్రామం తంగ బ్బర్ లో అడ్రస్ కు సమాచారం అందించగా వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారి సంతోషానికి అవధుల్లేవు కుటుంబ సభ్యులు సోదరుడు కమల్ కత్రియ అస్సాం పోలీసుల తో నాదర్గుల్ గ్రామంలో ఉన్న మాతృదేవోభవ ఆశ్రమానికి వచ్చారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ సీఐ నరేందర్ సమక్షంలో వారి కుటుంబ సభ్యులకు మిర్దుల్ కత్రియను అప్పగించారు. కుటుంబ సభ్యులందరూ మాతృదేవోభవ వ్యవస్థాపకులు గట్టి గిరికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## యాబై లక్షల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి




అశ్వారావుపేట ప్రజాపాలన: అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామం లో కోవిడ్ వ్యాక్సిన్ వికటించి మరణించిన అంగన్వాడీ టీచర్ పద్దం నాగమణికి ఎలాంటి పోస్టుమార్టం చేయకుండా ఇది కోవిడ్ వ్యాక్సిన్ వల్ల కాదని నిర్ధారించిన వినాయకపురం గవర్నమెంట్ డాక్టర్ రాంబాబు ఎలా నిర్ధారణ చేశాడు. కోవిడ్ వ్యాక్సిన్ వల్ల. ఎంతో మంది అస్వస్థతకు గురి అవుతుంటే ఇలాంటి డాక్టర్లు ప్రజల్ని ఎలా తప్పుదోవ పట్టిస్తున్నారని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని,ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది .చనిపోయిన పద్దం నాగమణికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం, మూడు ఎకరాల భూమి. డబల్ బెడ్రూమ్ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉండాలని. %వీఞూ%.నుంచి. డిమాండ్ చేశారు. అలాగే సున్నం బట్టి లో అంగన్వాడి టీచర్ సులోచన. %ఇశీజఱం% యాక్షన్ తీసుకొని హాస్పటల్లో చికిత్స పొందుతున్న ఆమెనే ప్రభుత్వ ఖర్చులతో మెరుగైన వైద్యం అందించాలని, ఇక నుంచి అయినా ఇలాంటి కరోనా వ్యాక్సిన్ మరణాలు ఆగేలా ప్రభుత్వం చూడాలని. ఎమ్మార్పీఎస్ ప్రభుత్వాని డిమాండ్ చేసింది. కోవిడ్ వ్యాక్సిన్ మరణాలను ఆపాలని ఈరోజు అశ్వారావు పేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు %ఎతీజూం%జిల్లా నాయకులు కోలేటి పకీరయ్య, నార్లపాటి సత్యం, మండల అధ్యక్షుడు నార్ల పాటి సుబ్బారావు,మండల ప్రధాన కార్యదర్శి ఉబ్బల త్రిమూర్తులు, మండల కార్యదర్శి అయినంపూడి నాగరాజు,మండల ఉపాధ్యక్షుడు నార్ల పాటి నాగేశ్వరవుస్టాలిన్ మహిళా నాయకురాలు మద్దాల దేవి,ఏలేటి సరోజినీ దేవి. మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఫార్మసీ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిని ఉరితీయాలి

## రాష్ట్ర బివిఎస్ఎస్ అధ్యక్షుడు వెంకట రాములు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాపాలన ) : బిఫార్మసీ విద్యార్థినిపై అఘాయిత్యానికి పాల్పడిన ఆరుగురు నిందితులను వెంటనే ఉరి తీయాలని రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకట్ రాములు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కరాటె మాస్టర్ జి.స్వాతి డిమాండ్ చేశారు. బుధవారం 10 ఫిబ్రవరి 2021న కీసర మండల పరిధిలోని రాంపల్లి ఆర్ఎల్ నగర్ లోని బిఫార్మసీ విద్యార్థినిని యంనంపేట్ కు చెందిన సెవెన్ సీటర్ ఆటో డ్రైవర్ శివతో పాటు మరో ఐదుగురితో కలిసి అపహరించారు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి అత్యాచారం చేసి శారీరకంగా తీవ్ర గాయాల పాలు చేసిన ఆరుగురు నిందితులను వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా చిన్నపిల్లలు, మహిళలపై లైంగిక వేధింపులు జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ జరిపి నిందితులకు వెంటనే శిక్షను అమలు పరచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎవరు కూడా ఇలాంటి పనులకు పాల్పడకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. పలు రద్దీ ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ నిఘా పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బివిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్యాట శంకర్, కార్యనిర్వహణ కార్యదర్శి వడ్ల అమరేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ఈ.నర్సింహాగౌడ్, పి.బందయ్య, సంఘం నాయకులు శ్రీనివాస్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ టీకా రెండవ డోస్ ఈనెల 13 నుండి ప్రారంభం

## జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 12, ప్రజాపాలన : కోవిడ్ టీకా కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో జిల్లాలో కోవిడ్ టీకా డోస్ తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. శుక్రవారం రోజున కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కోవిడ్ టీకా రెండోదశ పంపిణీపై అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు ప్రభుత్వ వైద్య సిబ్బంది, అంగన్‌వాడిలతో కలిపి 73 శాతం, ప్రైవేట్ హెల్త్‌కేర్ వర్కర్స్ 52 శాతం పోలీస్ శాఖ 57 శాతం, మున్సిపల్ వర్కర్స్ 9 శాతం, రెవెన్యూశాఖ 11 శాతం, పంచాయితీరాజ్ శాఖ 5 శాతం, కోవిడ్ వాక్సిన్ తీసుకోవడం జరిగిందని, మొదటి డోస్ తీసుకున్న 29 రోజుల తరువాత రెండో కోవిడ్ డోస్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే దానికి పూర్తి ఫలితం ఉంటుందన్నారు. ఇంతకు ముందు ఎవరెవరు ఏ సెంటర్ లలో వాక్సినేషన్ తీసుకున్నారో అదే సెంటర్లలో ఈ నెల 13 నుండి మళ్ళీ వాక్సినేషన్ వేయించుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలు వారికి కేటాయించిన ఆరోగ్య కేంద్రాలలో కోవిడ్-19 నిబంధనలు పాటిస్తూ దశల వారిగా వాక్సినేషన్ చేసుకోవలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్.నీరజ, జెడ్పీ సిఈవో నరేందర్, జిల్లా పంచాయితీ అధికారి నారాయణరావు, డిఆర్డిఏ పిడి శేషాద్రి, మున్సిపల్ కమీషనర్ స్వరూపారాణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి రవూఫ్ ఖాన్, మంచిర్యాల పట్టణ సిఐ లింగన్న, డా. బాలాజీ, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.





## కాలువ పూడిక తీయించాలి:ప్రజలు

మధిర, ఫిబ్రవరి 12, ప్రజాపాలన : మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద మురికి నీరు తో పాదచారులకు వాహనదారులకు ఇబ్బందిగా ఉన్న పరిస్థితి తక్షణమే మున్సిపాలిటీ పరిధిలోని బ్రిడ్జి దగ్గర ఉన్న కాలువలో పూడిక తీసి నీరు నిలువ లేకుండా చేయాలని ప్రతి ఉదయం పూట రోజూ ఇలాగే ఇబ్బంది కరంగా ఉందని మున్సిపల్ సిబ్బంది ఆ నీరు నిల్వ లేకుండా చూడాలని దానికి శాశ్వత పరిష్కారం చేయాలని మధిర పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# నిజమైన జర్నలిజంపై బురదజల్లే ప్రయత్నం నివారిస్తూ ..! కూకట్ పల్లి జర్నలిస్టులు ఐక్యవేదిక



కూకట్ పల్లి: (ప్రజాపాలన) నియోజకవర్గ స్థాయిలో జర్నలిస్టుల మనుగడపై నిజమైన జర్నలిజంపై బురదజల్లే ప్రయత్నం నివారిస్తూ జర్నలిస్టులు జర్నలిజం యొక్క మనుగడను కాపాడుతూ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిసస్తూ ముందుకెళ్లేందుకు జర్నలిస్టు ఐక్య వేదిక ఏర్పాటు చేసుకొని సంఘటితమై పోరాటానికి సిద్ధమయ్యారు. ఇటీవల జరిగిన బ్లాక్ మైలర్ ల అరెస్టుల ఈ వ్యవహారంలో జర్నలిస్టుల పేర్లు సంస్థల పేర్లు ప్రస్తావిసస్తూ మధ్యవర్తిత్వం చేశారని పోలీసులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ శాఖ అధికారుల పనితీరును క్రింది స్థాయి అధికారుల డొల్లతనాన్ని నిగ్గు తేల్చాలని అక్రమ నిర్మాణాల దారుల పై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకునే విధంగా ముందుకు వెళ్లాలని కోరుకుంటూ మూసాపేట పేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ కు "కూకట్ పల్లి జర్నలిస్టులు ఐక్యవేదిక" వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ స్పందిస్తూ విధి నిర్వహణ భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు వెళు_న్నామని వినతి పత్రం యొక్క సారాంశాన్ని పూర్తిగా పరిగణలోకి తీసుకుంటామని సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి జర్నలిస్టుల ఐక్య వేదిక సభ్యులు మాట్లాడుతూ కార్పొరేటు జర్నలిజం వచ్చినంత మాత్రాన నిజాన్ని జర్నలిజాన్ని కొన లేరని సమాజంలో ప్రజా సంక్షేమం కోసం నాయకులకు ప్రజలకు వారధిగా పనిచేయడానికి జర్నలిస్టులు ఇంకా ఉన్నారని గుర్తుంచుకోవాలని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిజంపై జీవితాన్ని కొనసాగిస్తూ సమాజం మీద బాధ్యతతో మెలిగే జర్నలిస్టులకు అండగా నిలబడాలని. నిజమైన జర్నలిస్టులకు మంచి రోజులు వచ్చే తరుణం ఆసన్నమైందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కూకట్ పల్లి అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, టి. యు. డబ్ల్యూ. జె ( హెచ్143)ఉపాధ్యక్షులు పి వి నాగరాజు కుమార్ , ఐజేయూ ఉపాధ్యక్షులు సముద్రాల కిరణ్, టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ప్రధాన కార్యదర్శి మండపాక కళ్యాణ్ చక్రవర్తి, పి. చంద్రకాంత్ (టీజేఎస్ ఎస్), కె. మోహన్ (టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ), సి. హెచ్. ఉమా మహేష్ (టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ), రాజిరెడ్డి (టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ), ఏ. లక్ష్మణాచారి (టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ), బి. శ్రీరాములు , బి .ఎస్ శివకుమార్ (టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ), ఆకుల సుధాకర్ (టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ), దారా విజయ్ భాస్కర్ (టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ), వై .సంజీవరెడ్డి (టి యు .డబ్ల్యూ. జె. ఎఫ్ ) తదితరులు పాల్గొన్నారు.

## వేగ నియంత్రణకు కు 20 డ్రమ్ములు వితరణ

10 డ్రమ్ము లను వితరణ చేసిన లారీ ఓనర్స్ అసోసియేషన్
మరో పది డ్రమ్ము లను అందించిన హెచ్.పీ గ్యాస్ ఓనర్ కళ్యాణి




మధిర, ఫిబ్రవరి 12, ప్రజాపాలన :మధిర లో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కు అతివేగమే కారణం గా భావించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు లేనందున బాధ్యతగా భావించి ముందుగా అన్న ఫౌండేషన్ చైర్మన్ మేళా0 శ్రీనివాస్ యాదవ్ పది డ్రమ్ములు అందించగా ఈరోజు లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనుమూరు వెంకటేశ్వరరావు 10 డ్రమ్ము లను అందించారు. అదేవిధంగా హెచ్.పీ గ్యాస్ ఓనర్ దోసపాటి కళ్యాణి మరో పది డ్రమ్ములను పోలీస్ వారికి అందించి వారి బాధ్యతను చాటుకున్నారు. ఏది జరిగినా, ఎవరో ఒకరిని విమర్శించటమే పనిగా పెట్టుకున్న వాట్సప్ వీరులున్న ఈ రోజుల్లో, జరిగిన ప్రమాదాన్ని బట్టి దాని సమస్య పరిష్కారానికి మార్గం ఆలోచిస్తూ, బాధ్యతగా వ్యవహరించి వేగ నియంత్రణ కు సుమారు 30 డ్రమ్ములు అందించిన దాతలు మేళం శ్రీనివాస్ యాదవ్ గారికి లారీ ఓనర్స్ అసోసియేషన్ కనుమూరి వెంకటేశ్వర్రావు గారికి హెచ్.పీ గ్యాస్ ఓనర్ కళ్యాణ్ గారికి మధిర పోలీస్ శాఖ తరపున టౌన్ ఎస్ఐ ఉదయ్ కుమార్ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మధిర సివిల్ సప్లై కార్మికులు సమ్మె నోటీస్




మధిర, ఫిబ్రవరి 12, ప్రజాపాలన : సివిల్ సప్లై కార్మికుల రేట్ల ఒప్పందంలో భాగంగా జనవరి 2020 నుండి కొత్త రేట్లను అమలు చేయాలని మధిర ఎం.ఎల్.ఎస్ పాయింట్ అధికారి ఎస్ రామిరెడ్డి గారికి సమ్మె నోటీసు ఇవ్వటం జరిగింది.. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శీలం నర్సింహారావు మాట్లాడుతూ :- రాష్ట్ర వ్యాప్తంగా గతంలో క్వింటా కి 18 రూపాయల నుంచి 23 రూపాయలకి రేట్లు ఒప్పందం జరిగిన ఇంతవరకు జీ.వో కాపీ రాకపోవడం చేత ఈనెల 15 జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం 18 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలోకి వెళుతామని రాష్ట్ర యూనియన్లు ఇచ్చిన పిలుపులో పాల్గొంటామని అన్నారు.. ఈలోగా జీ.వో కాపీ ఇచ్చి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ యూనియన్ సీఐటీయూ మేస్త్రీ గోగుల నాగమశ్వరరావు,కెమిస్ట్రీ చింతల నాగరాజు, గోగుల బాలక్రిష్ణ, పల్లపు గోపీ, రత్తయ్య , ఏడుకొండలు, ఆదాము, క్రిష్ణ, పద్మ నాభం, ప్రసాద్, లక్ష్మయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## భట్టిపై విమర్శలు చేసేటప్పుడు ఆలోచించుకోవాలి:అద్దంకి రవి



మధిర, ఫిబ్రవరి 12, ప్రజాపాలన : రాష్ట్ర మంత్రివర్యులు అజయ్ రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన దానిపై నిరసిస్తూ మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటినవీన్ రెడ్డి మరియు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ బట్టి విక్రమార్క గారిపై రాష్ట్ర మంత్రి మాట్లాడే ముందు ఒకసారి తన గురించి తాను ఆలోచించుకోవాలని ఎన్ని పార్టీలు మరి ఈరోజు రాష్ట్ర మంత్రి అయ్యారో ఖమ్మం ప్రజలకు తెలుసని అవినీతి సామ్రాజ్యం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ లో గెలిచి మీరు ఎన్ని కోట్లు తీసుకొని %తీం% లోకి పోయారో అందరికీ తెలుసని నీ అవినీతి సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి మీరు పార్టీలు మరలేదా మరి మీ శాఖ ద్వారా రిలీజ్ అయ్యే నిధుల లో నీ వాటా ఎంత అని నవీన్ రెడ్డి నిలదీశారు . మా నాయకుడు సిఎల్పీ నేత ఎప్పుడు ప్రజల లొవుండే నాయకుడు మీరే ఫామ్ హౌస్ నాయకులు ప్రజలలో విశ్వాసం కోల్పోయిన మిమ్ములను ప్రజలు చెప్పులతో కొట్టి గద్దె దించే రోజులు దగ్గరపడ్డాయని మీరు ఈవిధంగా మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉందని మధిర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ విమర్శించారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు చావా వేణు ఐఎన్టియుసి మండల అధ్యక్షులు కోరంపల్లి చంటి కిస్సాన్ సెల్ అధ్యక్షుడు దుంపా వేంకటేశ్వర రెడ్డి ఆవుల శ్రీనివాసరావు బొమ్మకంటి హరిబాబు యూత్ నాయకులు పొచేపల్లి సురేష్ సంపసాల గోపి కోట చంటి గద్దల రాకేష్ మాగంటి చంటి వంశీ తదితరులు పాల్గొన్నారు

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు
మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం.
దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ
తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు
స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై
ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తళ్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |


# శరీర దృఢత్వాన్ని పెంచుకోవాలి

**జిమ్ వలన జీవన శైలిని మారుస్తుంది**
**అలీ ఫిట్ నెస్ జోన్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 12 ( ప్రజాపాలన ) : శరీర దృఢత్వాన్ని పెంచుకోవాలని అలీ ఫిట్ నెస్ జోన్ డైరెక్టర్ డాక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ ఆనంద్ ఆసుపత్రి ఆవరణలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆదివారం అంబేద్కర్ భవనంలో బాడీ బిల్డింగ్ పోటీలను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. పోటీలలో నెగ్గిన వారికి నగదు బహుమతులు అందజేయబడునని సూచించారు. మొదటి బహుమతిగా 10 వేలు, ద్వితీయ బహుమతిగా 7 వేలు, తృతీయ బహుమతిగా 5 వేల రూపాయల చొప్పున అందజేయనున్నామని వివరించారు. జిమ్ కన్నా మరే ఇతర వ్యాయామాలు సాటి రావని తెలిపారు. శాస్త్రీయ పరంగా జిమ్ అన్నిటి కంటే ముఖ్యమైనదని రుజువైందని చెప్పారు. జిమ్ చేయడం వలన శారీరక దృఢత్వంతో పాటు మానసికంగా ఎదుగుతాడని పేర్కొన్నారు. మానవ జీవన శైలిలో జిమ్ ఒక భాగంగా నిలవాలని ఆకాంక్షించారు. జిమ్ చేయడం వలన ఇమ్యూనిటీ పవర్ వృద్ధి చెందుతుందని వివరించారు. శారీరక వ్యాయామం లేకపోవడంతో మనుషులు పలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన చెందారు. వ్యాయామం చేయని వ్యక్తి కంటే వ్యాయామం చేసిన వ్యక్తి జీవన ఆయుష్షు 15 సంవత్సరాలు వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తిండి కలిగితే కండకలదోయ్ నానుడిని నేటి యువతకు అత్యంతావశ్యకమని గుర్తు చేశారు. ఈ సమావేశంలో మల్ల యోధులు సద్దాం, అరుణ్, వసీమ్, ప్రవీణ్, ఎంఐఎం నాయకుడు ఫెరోజ్ బేగ్ లు పాల్గొన్నారు.

## బంగారు కడ్డీలు కొనడానికి సువర్ణావకాశం అందిస్తున్న మలబార్



అమీర్ పేట్ ఫిబ్రవరి13(ప్రజాపాలన): ప్రముఖ బంగారు ఆభరణాల సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ వినియోగదారుల కోసం బాధ్యతాయుతమైన బంగారు గనుల నుండి సేకరించిన నాణ్యమైన బంగారు కడ్డీలను కొనుగోలు చేసే సువర్ణ అవకాశం కల్పిస్తుంది అని మలబార్ గ్రూప్ చైర్మన్ ఎమ్ పి అహ్మద్ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమజిగూడ షోరూంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్టోర్ హెడ్ షెరీజ్ మాట్లాడుతూ..అక్రమ బంగారం దేశంలోకి పెద్ద ఎత్తున దొంగ రవాణా చేయబడి విస్తృతంగా అమ్మబడుతుందని అన్నారు. వర్తకులు, నగల వ్యాపారులు ,వినియోగదారులు తెలియకుండా వారి వలలో పడుతున్నారని అన్నారు.అంతేకాకుండా బ్యాంకులు ,ఇతర వనరుల నుండి బంగారం కొనడం కష్టతరం అవుతుంది.ఇలాంటి ఇబ్బందులను నిరసిస్తూ బంగారం పారదర్శకంగా కొనుగోలు చేసే అవకాశం మలబార్ గోల్డ్ కలిపిస్తుందని తెలిపారు.బారతదేశంలోని ఏ ప్రాంతం నుండి అయినా బంగారం చేసుకోవడానికి మలబార్ బులియన్ డెస్క్ 9961174999 (ఎక్స్ టెన్షన్ 4272,4291 ) పై సంప్రదించగలరని కోరారు.

# జాతీయ రహదారులపై కొనసాగుతున్న సందిగ్ధత

వరంగల్, ఫిబ్రవరి 12,: జాతీయ రహదారుల విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. రాష్ట్రం కోరిన 1700 కిలోమీటర్ల రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చే ప్రతిపాదనలు గత రెండేండ్లుగా పెండింగ్‌లో పెట్టడమే ఇందుకు కారణంగా కనిపిస్తున్నది. ఇందులో దాదాపు 1000 కిలోమీటర్ల మేర రహదారులకు డీపీఆర్ (పూర్తిస్థాయి నివేదిక)ను సమర్పించినవే ఉండడం గమనార్హం. సీఎం కేసీఆర్, రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి జాతీయ రహదారులను మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఉన్నతాధికారులు ఇప్పటికే పలుమార్లు కేంద్ర అధికారులు అడిగిన వివరాలను అందజేశారు. ప్రతిపాదిత జాతీయ రహదారుల అవసరాన్నీ, సాధ్యాసాధ్యాలను ఏకరువు పెట్టినప్పటికీ కేంద్రం కనికరించడం లేదు. ఆర్థికమాంద్యం నేపథ్యంలో కేంద్రం నుంచి మంజూరవుతున్న జాతీయ రహదారులే తక్కువగా ఉంటుండగా, అందులోనూ బీజేపీ పాలిత రాష్ట్రాలకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని ఒక ఉన్నతాధికారి తెలిపారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు అవతల నిర్మించ తలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు విషయంలోనూ రెండు వేర్వేరు డీపీఆర్‌లను కేంద్రం కోరింది. అందులో ఒకటిని మాత్రమే ఆమోదించి చేతులు దులుపుకున్నది. జాతీయ రహదారిగా ప్రకటించిన భాగానికి కూడా ఇప్పటివరకు ఒక్క రూపాయి మంజూరు చేయలేదు. సమీప భవిష్యత్తుల్లో నిధులు విడుదల చేసే పరిస్థితులు కనిపించడం లేదని అధికారులు అంచనా వేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కూడా సొంతంగా ప్రాజెక్టు చేపట్టే పరిస్థితి లేకపోవడంతో ప్రత్యామ్నాయాలపై దష్టి సారించారు. రీజినల్ రింగ్ రోడ్డు 340 కిలోమీటర్ల నిర్మాణానికి రూ.7000 కోట్లు ఖర్చు కానుండగా, భూసేకరణకు మరో రూ.3000 కోట్లు అవసరమని ప్రాథమిక అంచనా. ఒయాన్స్, ఫీడ్‌బ్యాక్ కన్సల్టెన్సీలకు ప్రత్యామ్నాయాల సాధ్యాసాధ్యాలతో నివేదిక సమర్పించాలని కోరారు. గతంలో నార్కట్‌పల్లి – అద్దంకి రహదారి, రాజీవ్ రహదారిని బీఓటీ



పద్దతిలో నిర్మించిన విషయం విదితమే. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం (పీపీపీ విధానం)తో పాటు తక్కువ వడ్డీకి బయటి నుంచి అప్పులు తెచ్చి రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు వేయడం, ల్యాండ్ పూలింగ్ తదితర అన్ని మార్గాలను కన్సల్టెన్సీలు పరిశీలించనున్నాయి. ఇప్పటికే అధ్యయనం మొదలెట్టిన కన్సల్టెన్సీలు త్వరలోనే నివేదిక సమర్పించనున్నట్టు సమాచారం. ఆర్‌ఆర్‌ఆర్ విషయంలో ఇది విజయవంతమైతే కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న మిగిలిన రోడ్ల విషయంలోనూ ఇదే పద్దతిలో ముందుకెళ్లే అవకాశమున్నది. ఎల్.బీ.నగర్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వేయాలని భావిస్తున్న 8 లైన్ల రహదారికి కేంద్రం ఆమోదం తెలిపే అవకాశాలు కనిపిస్తున్నాయి. రూ.300 కోట్ల వ్యయం అయ్యే దీని విషయమై కేంద్ర వార్షిక ప్రణాళికలో చేర్చడంతో దీనికి త్వరలోనే గ్రీన్ సిగల్ ఇస్తారని భావిస్తున్నారు. 20 కిలోమీటర్ల మేర ఉద్దేశించిన ఈ రహదారికి సంబంధించిన విషయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు గురువారం ఢిల్లీ నుంచి ప్రాంతీయ అధికారి రానున్నారు. రాష్ట్ర అధికారులతో కలిసి ఆయన స్థానికంగా పర్యటించి విషయాలను సేకరించనున్నారు. కాగా ఆదిలాబాద్ లో నిర్మల్ – ఖానాపూర్ (20 కిలోమీటర్లు) రూ.150 కోట్ల అంచనా వ్యయం, నకిరేకల్ – నాగార్జునసాగర్ (30 కిలోమీటర్లు) రూ.300 కోట్ల అంచనా వ్యయంతో ఉన్న రోడ్లకు ఇప్పటికే జాతీయ రహదారులుగా పరిగణిస్తూ మంజూరు ఇచ్చిన సంగతి తెలిసిందే.

## బోర్డర్ నుంచి నరుక్కొని వస్తున్న షర్మిల

హైదరాబాద్, ఫిబ్రవరి 12, :షర్మిల పార్టీ పెడుతున్నారు. ఇది క్లియర్. అందులో ఎలాంటి డౌటూ లేదు. రాజన్న రాజ్యం తెస్తా అంటున్నారు. అంటే.. సీఎం చైరే టార్గెట్. మరి ఎట్టా. హౌ.. అనేది క్వశ్చన్. రాజశేఖర్ రెడ్డికి.. తెలంగాణలో ఫ్యాన్స్ బానే ఉంటారు. కానీ.. తెలంగాణ మొత్తం కాదు. తెలంగాణ కొట్లాట ఎక్కువగా జరిగింది. కరీంనగర్ సైడ్ నుంచే.. ఆపింది రాజశేఖర్ రెడ్డే అనే పేరుంది కాబట్టి.. అటు సైడు.. రాజశేఖర్ రెడ్డికి ఫ్యాన్స్ ఫాలోయింగ్ పెద్దగా ఉండదు. అందులో ఎలాంటి డౌటూ లేదు. ఉంటే టీఆర్ఎస్.. లేదంటే బీజేపీ. అంతే. అంతకు మించి.. వేరే పార్టీకి అక్కడ ప్లేస్ తక్కువే. కాంగ్రెస్ ఎలాగూ.. డౌన్ అయిపోయింది. టీఆర్ఎస్ బలంగానే ఉంది. బీజేపీ ఇప్పుడు బలపడుతోంది. బండి సంజయ్ ది కూడా అటే కాబట్టి.. ఆ జిల్లాలు లాక్కొస్తారు. ఇక షర్మిలాకి మిగిలింది ఆంధ్రప్రదేశ్ బోర్డర్. ఇటు జగన్ ఎఫెక్ట్ ఎంతో కొంత ఉండే ఉంటుంది. మొన్నటి దాకా.. వైసీపీ కాస్తో కూస్తో ఉంది. ఇప్పుడు టీఆర్ఎస్ కాస్త ఆక్రమించింది. కానీ.. ఇప్పుడు షర్మిల వస్తే.. కాస్త కదలిక వస్తుంది. అందులో ఎలాంటి డౌటూ లేదు. ఇకపోతే.. రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన బలం.. ఉమ్మడి నల్గొండ జిల్లా.. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఉంటుంది. ఖమ్మం జిల్లా ఎవ్వారం వదిలేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో కాస్తో కూస్తో ఉంటుంది. ఇటు టీఆర్ఎస్ నుంచి కూడా.. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన లీడర్లు బలంగానే ఉన్నారు. అయినా సరే.. షర్మిల పార్టీకి ఉనికి కనిపిస్తుంది. ఇప్పుడు ఖమ్మం పై ఫోకస్ చేశారు షర్మిల. ఫస్ట్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా లీడర్లతో మీట్ అయిన.. షర్మిల. నెక్స్ట్ ఖమ్మం జిల్లాపై ఫోకస్ చేస్తున్నారు. ఆ మధ్య టీఆర్ఎస్ లీడర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు కూడా వీటికి బలం ఇస్తున్నాయి. అయితే.. ఇక్కడ రెండు పాయింట్స్ ఉన్నయ్.. ఒకటి.. ఆంధ్రప్రదేశ్ కి ఆనుకుని ఉన్న ఏరియాలో మాత్రమే.. షర్మిలకి బలం ఉండేలా కనిపిస్తుంది. ఇకపోతే.. టీఆర్ఎస్ వీక్ గా ఉంది కూడా ఇక్కడే. ఈసారి గెలవాలి అంటే.. ఇటు కూడా బలపడాలి. లేదంటే కష్టమే. అందరూ అనుకుంటున్నట్లు.. షర్మిల ఇటు సైడ్ బలపడి ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుంటే.. టీఆర్ఎస్ మిగిలిన తెలంగాణ జిల్లాల్లో ఎమ్మెల్యే సీట్లు మరిన్ని గెలుచుకుంటే.. టీఆర్ఎస్ ప్రభుత్వం ఫామ్ చేయడానికి.. షర్మిల ఎమ్మెల్యేలు హెల్ప్ అవుతారా.

## బెంగాల్ ఫీల్డ్ లెక్కలేంటీ..

కోల్ కత్తా, ఫిబ్రవరి 12, :వరుసగా ఫెయిలవుతూనే ఉన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో చావు దెబ్బతిన్నారు. హర్యానాలో గెలవలేకపోయినా ఇతర పార్టీల మద్దతుతో అధికారంలోకి రాగలిగారు. ఇక తాజాగా జరిగిన బీహార్ లో గెలుపు బీజేపీ ది అనడం అంత బాగుండదేమో. ఎందుకంటే బలమైన కూటమిగా చెప్పుకునే జేడీయూ, బీజేపీ కలసి పోటీ చేసినా అనుకున్న స్థానాల్లో విజయం సాధించలేకపోయింది. ఇలా అన్ని రాష్ట్రాలు వరసగా బీజేపీకి దెబ్బతీస్తూనే ఉన్నాయి. మహారాష్ట్రలో గెలిచినా అధికారంలోకి రావడానికి వీలుపడలేదు. అలాంటిది పశ్చిమ బెంగాల్ లో సాధ్యమవుతుందా? ఇప్పుడు ఈ అనుమానం అన్ని పార్టీల్లోనూ కలుగుతుంది. మమత బెనర్జీని ఒంటరిని చేసి కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఆడుకుంటున్నారన్న విమర్శలను బీజేపీ ఇప్పటికే ఎదుర్కొంటుంది. వరసగా తృణమూల్ కాంగ్రెస్ నేతలను పార్టీలోకి చేర్చుకుంటుండటంతో మమత బెనర్జీ పై సానుభూతి ఎక్కువవుతుందంటున్నారు. మమత బెనర్జీని బెంగాలీలు లోకల్ గా చూస్తున్నారు. అయితే బీజేపీ శృతిమించి చేస్తున్న రాజకీయంతో మమత బెనర్జీకి బ్యాటిల్ ఫీల్డ్ అనుకూలంగా మారిందంటున్నారు. ఇప్పటికే బీజేపీ ఇతర పార్టీల నుంచి నేతలను చేర్చుకుంటుండటంతో ఫుల్ జోష్ లో ఉన్నట్లు బయటకు కన్పిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థి?తి కన్పించడం లేదు. మమత బెనర్జీని నేరుగా ఎదుర్కొనలేక ఇటు గవర్నర్, అటు పార్టీ నేతలను చేర్చుకోవడం ద్వారా ఇబ్బందులు పెట్టడంపై క్షేత్రస్థాయిలో ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. మమత బెనర్జీ కూడా దీనిని ధీటుగానే ప్రజల్లోకి తీసుకెళుతున్నారు. తాను బీజేపీకి భయపడేది లేదని, ఎంతమందిని తీసుకెళతారో తీసుకెళ్లమని బీజేపీకి సవాల్ విసురుతున్నారు. నిజానికి ఇప్పటి వరకూ వెళ్లిన టీఎంసీ నేతల్లో ఒక్క సువేంద్ర అధికారి మాత్రమే బలమైన నేత. మిగిలన చోట్ల నేతలు వెళ్లారు తప్పించి క్యాడర్ వెళ్లలేదని మమత బెనర్జీ చెబుతున్నారు. నిజంగా కూడా క్షేత్రస్థాయిలో క్యాడర్ ఎవరూ వెళ్లకుండా టీఎంసీలోనే ఉన్నారు. ఇక నందిగ్రామ్ లో తాను పోటీకి దిగుతానని ప్రకటించడం వెనక కూడా క్యాడర్ కు ధైర్యం చెప్పే ప్రయత్నమేనంటున్నారు. మొత్తం మీద ఎంత మందిని చేర్చుకున్నా ఫలితం తమవైపు ఉంటుందని మమత బెనర్జీ చెబుతున్నారు. బీజేపీ మాత్రం చేరికలతోనే తమ బలం పెరుగుతుందని భావిస్తుంద. చూడాలి ఏం జరుగుతుందో?

## కాంగ్రెస్ ను టార్గెట్ చేసిన కుమారస్వామి

బెంగళూర్, ఫిబ్రవరి 12, :కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి మాటలు వింటుంటే నవ్వొస్తుంది. అధికారం కోల్పోయిన ఏడాది తర్వాత ఆయన చెప్పే పలుకులకు విలువ ఉంటుందా? కాంగ్రెస్ పై కుమారస్వామి చేసే ఆరోపణలకు విశ్వసనీయత ఉంటుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది. కుమారస్వామి ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. తనను కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా పనిచేయలేదని చెప్పారు. అంతవరకూ ఓకే. తాను కేవలం ఫస్ట్ డివిజన్ క్లర్క్ గా మాత్రమే పనిచేశామని చెప్పారు. అయితే కుమారస్వామి గతంలో బీజేపీ మద్దతుతోనూ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఎక్కువ కాలం బీజేపీ కూడా ఉంచలేదు. అయినా ఆరోజు బీజేపీ తన ప్రభుత్వాన్ని ఆటంకాలు ఏర్పరిచినా కుమారస్వామి ఆ పార్టీని పన్నెత్తు మాట అనలేదు. అయితే 14 నెలల పాటు కాంగ్రెస్ సహకారంతో ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత దిగిపోయిన వెంటనే కాంగ్రెస్ పై ఆరోపణలు చేస్తున్నారు. కుమారస్వామి ఎప్పుడూ ఒంటరిగా గెలవలేరు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థానాలను గెలుచుకోలేరు. ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఏదో ఒక పార్టీ సహకారంతోనే ముఖ్యమంత్రి కాగలిగారు. భవిష్యత్ లోనూ అంతే. ఎవరో ఒకరి మీద కుమారస్వామి ఆధారపడక తప్పదు. తన సహకారం మరొక పార్టీకి ఇవ్వాల్సి ఉంటుంది. కేవలం కొన్ని ప్రాంతాలకే పరిమితమైన పార్టీ కావడంతో ఈ సమస్య ఎప్పుడూ ఉండేదే. ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా కుమారస్వామి సొంతంగా నిర్ణయాలు తీసుకునే వీలుండదు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తూ మాట్లాడటం వెనక కుమారస్వామికి ఒక వ్యూహం ఉందంటున్నారు. ఇప్పటికే అనేక నియోజకవర్గాల్లో జనతాదళ్ ఎస్ వీక్ గా ఉంది. క్యాడర్ లో తిరిగి జోష్ ను నింపాలంటే ఏదో ఒక ప్రకటన చేసి నిత్యం జనం నోళ్లలో నానుతూ ఉండాలి. ఇప్పుడు కుమారస్వామి కూడా అదే పనిలో ఉన్నట్లు కనపడుతుంది. కానీ కుమారస్వామి ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఒకరు చెప్పినట్లు ఆడాల్సిందే. నడుచుకోవాల్సిందే.

# నేపాల్‌లో ఇటీవలి పరిణామాలు

నేపాల్‌లో ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు భారత ప్రజానీకాన్ని ఉత్కంఠకు గురి చేశాయి. ఈ నేపథ్యంలో సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, ఈ వ్యాస రచయిత (జోగేంద్ర శర్మ) నేపాల్ కమ్యూనిస్టు పార్టీ నాయకులతో చర్చించారు. ఆ చర్చల ఆధారంగా రాసిన వ్యాసమిది.

పార్లమెంటరీ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు... 2018లో... నేపాలీ కమ్యూనిస్టు ఉద్యమం లోని రెండు ప్రధాన స్రవంతులుగా ఉన్న సిపిఎన్ (యుఎంఎల్), సిపిఎన్ (మావోయిస్టు సెంటర్) విలీనమై (ఐక్య నేపాల్ కమ్యూనిస్టు పార్టీ) ఎన్నికల్లో పోటీ చేసి మూడింట రెండొంతుల మెజార్టీతో తిరుగులేని విజయం సాధించింది. ఏడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు గాను ఆరింటిని కైవసం చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ అనిశ్చితి తొలగిపోయినట్టేనని నేపాలీ ప్రజలు, అలాగే ప్రపంచ వ్యాపితంగా ఉన్న ప్రజానీకం ఆశించారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలను కమ్యూనిస్టు ప్రభుత్వం నెరవేరుస్తుందని, వారికి ఊరటనిస్తుందని, సంస్థలను నిర్మించి, వాటి పటిష్టతకు అవసరమైన చట్టాలు తెస్తుందని, సమాఖ్య వ్యవస్థ ఏర్పాటు, రాజ్యాంగ నిబంధనల ప్రకారం సమాఖ్య వ్యవస్థ సాఫీగా సాగేందుకు అవసరమైన నిబంధనలను రూపొందిస్తుందని ప్రజలు కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టారు.

రెండు కమ్యూనిస్టు పార్టీలు విలీనమైనట్లు 2018, మే 17న ప్రకటించాయి. దీనిని రెండు పార్టీల విలీనంగా మాత్రమే చూడరాదు, నేపాల్ కమ్యూనిస్టు ఉద్యమంలో రెండు సైద్ధాంతిక పాయల కలయికగా కూడా ఉంటుందని అవి హామీ ఇచ్చాయి. కామ్రేడ్ కె.పి. శర్మ ఓలి, పుష్ప కుమార్ దహల్ ప్రచండ ...ఇద్దరూ పార్టీకి చైర్మన్లుగా ఉంటారని ప్రకటించారు. మాధవ్ కుమార్ నేపాల్‌ను పార్టీ సీనియర్ నాయకునిగా వ్యవహరిస్తారని చెప్పారు. పార్టీ నిర్ణయం ప్రకారం ఇద్దరు చైర్మన్ల మధ్య పని విభజనలో భాగంగా కె.పి. ఓలి పార్టీతో సంప్రదిస్తూ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తారు. ప్రచండకు పార్టీ నిర్వహణ బాధ్యతను అప్పగించడం తోబాటు కార్యనిర్వాహక అధికారాన్ని దఖలుపరిచారు. పార్టీ విలీన ప్రక్రియ అట్టడుగు స్థాయివరకు తీసుకెళ్లి పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రచండకు అప్పగించారు.

పార్టీ చేసిన ఈ నిర్ణయాలన్నిటిని కె.పి. ఓలి ఉల్లంఘించి, వ్యక్తిగత పోకడలకు పోవడంతో సమిష్టి నిర్ణాయక ప్రక్రియ నిలిచిపోయింది. విలీన ప్రక్రియ దాదాపు ఆగిపోయింది. నిర్ణీత సమయంలో జరగాల్సిన పార్టీ విలీన మహాసభ సన్నాహాలు ఆగిపోయాయి. ఓలి సీనియర్ నాయకులను, పార్టీ అత్యున్నత నిర్ణాయక సంస్థలను తోసిరాజని తన ఇష్టానుసారం ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపణలున్నాయి. ఓలి తన రాజకీయ ఆకాంక్షలు, వ్యక్తిగత ఎజెండాను నెరవేర్చుకోవడం కోసం వ్యక్తిపూజను ప్రోత్సహించారు. ఈ క్రమంలో ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారు. పార్టీని పూర్తిగా ఆయన పక్కన పెట్టేశారు. ఫలితంగా అన్ని రంగాల్లోను ప్రభుత్వం విఫలమైంది. ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతున్నది. ఓలిని సరిదిద్దడానికి పార్టీ చేసిన అన్ని యత్నాలు విఫలమయ్యాయి.

ఈ పరిస్థితుల్లో, 20 మంది సభ్యుల విజ్ఞప్తి మేరకు స్థాయీ సంఘం సమావేశమై కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు చేసింది. ప్రభుత్వ విధానాల్లో సోషలిస్టు దృక్పథం ప్రతిబింబించేలా చూడాలని ప్రధాని కె.పి.ఓలిని ఆదేశించింది. అవినీతిని అరికట్టాలని, ముఖ్యమైన విధాన నిర్ణయాలు, రాజకీయ నియామకాలు చేపట్టడానికి ముందు పార్టీని సంప్రదించాలని కోరింది. కేంద్ర మంత్రిమండలి , రాష్ట్రాల ప్రభుత్వాల పునర్వ్యవస్థీకరణ వంటివి పార్టీని సంప్రదించాకే చేపట్టాలని సూచించింది. 2021 ఏప్రిల్‌లో పార్టీ మహాసభ నిర్వహించాలని నిర్ణయించింది. పార్టీ స్టాండింగ్ కమిటీ నిర్ణయాన్ని బేఖాతరు చేస్తూ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, ముఖ్యమైన రాజకీయ నియామకాలను ఓలి చేపట్టారు. పార్టీకి తెలియజేయకుండా ఆయన ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై పార్టీలో పెద్దయెత్తున విమర్శలొచ్చాయి. ప్రధానికి, పార్టీ ఇతర సీనియర్ నేతలకు మధ్య పత్రాల లేఖల యుద్ధానికి దారి తీసింది. ఈ రగడ జరుగుతుండగానే ప్రధాని ఓలి రాజ్యాంగ సంస్థల్లో తనవారిని నియమించుకునేందుకు వీలుగా రాజ్యాంగ పరిషత్ చట్ట నిబంధనలను సవరిస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేశారు. రాజ్యాంగ వ్యవస్థల మధ్య సమతౌల్యం దెబ్బ తినకుండా చూసేందుకు ఉద్దేశించిన నిబంధనలను నీరుగార్చేలా ఈ ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. దీనిపై పార్టీ స్థాయీ సంఘం అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించింది. దీనికి ప్రధాని ఓలి కూడా హాజరయ్యారు. ఈ సమావేశం అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని, పార్టీ ఐక్యత పరిరక్షించబడుతుందని అందరూ ఆశించారు. రాజ్యాంగ మండళ్ళకు తానెవరినీ నియమించలేదని, తాను విడుదలజేసిన ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకుంటానని ఓలి ఈ సమావేశంలో చెప్పారు. కానీ అలా జరగలేదు. పైగా, రాజ్యాంగ సంస్థల్లో ఐదు ప్రధానమైన పదవుల్లో నాల్గింటికి అప్పటికే నియామకాలు జరిపేశారని స్పష్టమైంది. ఇది పార్టీ స్థాయీ సంఘాన్ని తప్పుదోవ పట్టించడమే. దీంతో పార్టీలో సంక్షోభం మరింత ముదిరింది.

గతేడాది డిసెంబరు 20న, ప్రతినిధుల సభ తనను ప్రధాని పదవి నుండి తొలగిస్తుందన్న భయంతో ఓలి, మొత్తంగా ప్రతినిధుల సభను రద్దు చేసి తాజాగా ఎన్నికలు జరపాలని అధ్యక్షురాలికి లేఖ రాశారు. ఈ చర్య నేపాల్ రాజ్యాంగానికి విరుద్ధమని, రద్దు చేయవద్దని ఎన్‌సిపి, ఇతర ప్రతిపక్షాలు కోరినప్పటికీ... అధ్యక్షురాలు పార్లమెంట్ రద్దును ఆమోదించి, తాజా ఎన్నికలకు ఆదేశించారు.

ముదిరిన రాజకీయ సంక్షోభం

దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం మరింత ముదిరింది. పార్లమెంట్‌ను రద్దు చేయాలన్న ఆర్డినెన్స్‌ను ఉపసంహరించుకోవాలని ప్రధాని ఓలిని పార్టీ ఆదేశించింది. అందుకు ఆయన తిరస్కరించారు. ఈ నేపథ్యంలో పార్టీ కేంద్ర కమిటీ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించాల్సిందిగా ఓలిని ఆదేశించింది. ఆయన మళ్ళీ తిరస్కరించడంతో పార్టీ కో చైర్మన్‌గా ఓలిని తొలగించాలని మూడింట రెండొంతుల మెజారిటీతో కేంద్ర కమిటీ నిర్ణయించింది. మాధవ్ కుమార్ నేపాల్‌ను పార్టీ చైర్మన్‌గా ఎన్నుకుంది. ఇరువురు చైర్‌పర్సన్లు ప్రచండ, మాధవ్ కుమార్ నేపాల్‌కు సమాన అధికారాలు కల్పిస్తూ స్పష్టమైన నిబంధనలను రూపొందించింది. అధ్యక్షుడి నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని, అలాగే రాజ్యాంగం పైన, ప్రజాస్వామ్యం పైన జరిగిన ఈ దాడికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది. అధ్యక్షుడి రాజ్యాంగ విరుద్ధమైన చర్యపై వేసిన కేసు సుప్రీంకోర్టులో వుంది. పార్లమెంటు పునరుద్ధరణలో న్యాయ వ్యవస్థ కీలక పాత్ర పోషించనుంది.

ఈ పరిణామాల మధ్య ఓలిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి తొలగించింది. పార్టీ, చిహ్నం తమకే కేటాయించాలంటే తమకు కేటాయించాలని ఇరు పక్షాలు ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాయి. ఎన్నికల కమిషన్ తన తీర్పును ఇంకా వెల్లడించాల్సి ఉంది. ఫిబ్రవరి 1న ఎన్‌సిపి కేంద్ర కమిటీ సమావేశమై పార్టీ నుంచి ఓలిని బహిష్కరించాలన్న సెంట్రల్ సెక్రటేరియట్ నిర్ణయాన్ని ధ్రువీకరించింది. ఆ మరుసటి రోజు ఎన్‌సిపి నేతలు ఎన్నికల కమిషన్‌ను కలిసి, పార్టీ, చిహ్నం తమకే చెందుతుందని చెప్పారు. ఇందుకు ఆధారంగా తమతో వున్న కేంద్ర కమిటీ సభ్యుల జాబితాను ఎన్నికల సంఘానికి అందచేశారు.

రాజకీయ మితవాదం

ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు హోరెత్తుతున్న నేపథ్యంలో నేపాల్‌లో తిరోగామి, మితవాద శక్తులు ఉన్నట్టుండి ఒక్కసారిగా తిరుగుబాటు చేశాయి. నేపాల్‌లో గత పదేళ్ల నుంచి హిందూత్వ మతోన్మాద శక్తులు అత్యంత క్రియాశీలంగా పని చేస్తున్నాయి. సమాఖ్య, ప్రజాతంత్ర నేపాల్ రిపబ్లిక్‌ను హిందూత్వ రాష్ట్రంగా మార్చాలని అవి చూస్తున్నాయి. ఇదే అదనుగా భావించి నేపాల్ మాజీ నిరంకుశ ప్రభువు తన శక్తిని కూడదీసుకునేందుకు దేశవ్యాప్తంగా పర్యటిస్తూ, బహిరంగ సభలు నిర్వహిస్తున్నాడు. ఈ మితవాద శక్తులు నేపాల్ కమ్యూనిస్టు పార్టీపై దాడి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. నేపాల్ రాజకీయాలపైన ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అనేక కష్టనష్టాలకోర్చి, త్యాగాలకు సైతం వెనుకాడకుండా పోరాడి సాధించుకున్న రాజ్యాంగానికే ముప్పు ఏర్పడింది.

సుదీర్ఘ కాలం పాటు సాగిన రాజకీయ కల్లోలం నుంచి నేపాల్‌ను బయట పడేసేందుకు ప్రజలు అనేక త్యాగాలు చేశారు. రాజరిక వ్యవస్థ రద్దయిన తర్వాత, 2018లో సంపూర్ణ మెజారిటీతో ఓలి ప్రధాని కావడానికి ముందు, 12 ఏళ్ళ వ్యవధిలో ఏకంగా పది మంది ప్రధానులు మారారంటేనే రాజకీయ అస్థిరత ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. గత సార్వత్రిక ఎన్నికల్లో నేపాల్ కమ్యూనిస్టు పార్టీకి స్పష్టమైన తీర్పునివ్వడంలో ప్రజల రాజకీయ పరిపక్వత, వారి ఆకాంక్షలు ప్రతిబింబించాయి. దురదృష్టవశాత్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైంది. ఓలి ప్రభుత్వ నిర్వాకానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ దాదాపు అన్ని రాష్ట్రాల్లో నిరసన ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహిస్తోంది. ఈ సభలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది. ప్రతిపక్ష పార్టీలు, పౌర సమాజం, వృత్తి నిపుణులు, నల్గురు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులతో సహా చాలా మంది ప్రతినిధుల సభ రద్దుకు వ్యతిరేకంగా తమ గళం విప్పారు. నేపాల్ సంక్షోభం గురించి మాధవ్ కుమార్ నేపాల్ మాట్లాడుతూ...'ఉవ్వెత్తున సాగిన ప్రజా ఉద్యమం ద్వారా సాధించుకున్న నేపాల్ ఫెడరల్ ప్రజాతంత్ర రిపబ్లిక్ సోషలిస్టు భావనలు, ప్రజాతంత్ర విలువలు, రాజకీయ భాగస్వామ్యం, ప్రజల చేతికి అధికారానికి హామీ ఇస్తున్న రాజ్యాంగంపై తిరోగామి శక్తులు జరిపిన దాడి'గా దీనిని అభివర్ణించారు. 'మన పార్టీకి చెందిన ఒక వ్యక్తి నేతృత్వం లోనే ఫెడరల్ రిపబ్లిక్‌పై ఈ దాడి జరగడం దురదృష్టం' అన్నారు. అన్ని రాష్ట్రాల్లోను పార్టీ శ్రేణులు చాలా వరకు కమ్యూనిస్టు పార్టీ వెంటే ఉన్నారని, వారంతా కె.పి.ఓలి నేతృత్వంలోని వర్గానికి వ్యతిరేకంగా పోరాడుతున్నారని మాధవ్ కుమార్ నేపాల్ పేర్కొన్నారు. నేపాల్‌లో ప్రస్తుత పరిస్థితి చాలా గందరగోళంగా ఉంది. ఇది ఇంకెన్ని మలుపులు తీసుకుంటుందో చెప్పలేం. ఏడు దశాబ్దాల వర్గ, ప్రజా పోరాటాల అనుభవంతో నేపాల్ కమ్యూనిస్టు ఉద్యమం ఈ సంక్షోభాన్ని విజయవంతంగా అధిగమించగలదని మనందరం ఆశిద్దాం.